అమృతాంజనీవారి
వ్రామరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 206 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO గురువారం 31-10-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర మద్రాసు ఎల్లల ఒప్పందం శాశ్వతం

త్వరలో అల్పసంఖ్యాకుల రక్షణ సమస్యలపై తగు ఏర్పాట్లు

లాభనష్టాల బేరీజుకూడదని మద్రాసుమంత్రిహితవు

మద్రాసు, అక్టోబరు 30: "ఆంధ్ర మద్రాసు సరిహద్దు తగాదా శాశ్వతంగా పరిష్కారమైపోయింది. ఏ పరిస్థితిలోనూ దానిని యిక తిరగదోడడం అంటూ జరగదు" అని ఆర్థికమంత్రి, సభా నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం యీవాళ మద్రాసు శాసనసభలో ప్రకటించారు

శ్రీ సత్యవాణి కలయార్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం పరిహద్దుల సవరణకు సంబంధించిన శాసనం త్వరలో తయారు అవుతుందని కూడా చెప్పారు

తరువాత శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా తేలా అన్నారు

"మద్రాసురాష్ట్రంలో ఉండిపోయే అరణియార్ ప్రాంతపుప్రజలు భూములకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ఏర్పాట్లను ఆలోచించి తగు సిఫార్సు చేయటానికి ఒక ప్రత్యేక ఉద్యోగుల సంఘాన్ని నియమించాం తమ నియోగులే ఎల్లాంటి వివాదాలూ రాకుండా ప్రయత్నిస్తారు ఈ సంఘం నివేదికను అనుసరించి ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాలు ఒక శాశ్వతమైన ఏర్పాటుకు వస్తాయి

దక్షిణ ప్రాంతీయ మండలి తాలూకు మంత్రుల సంఘం మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలలోని భాషా అల్పసంఖ్యాకుల హక్కులకు కూడా శాశ్వతాలకు సంబంధించిన ఒక పథకాన్ని తయారు చేస్తుంది"

"పరిహద్దుల పరిష్కారాలవల్ల 80 వేల మంది తమిళులు ఆంధ్రకు, 90 వేల మంది తెలుగువారు మద్రాసు రాష్ట్రానికి మారారు చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్య పరిష్కారమైంది. అందుకు మనమంతా సంతోషించాలి మన లాంటి ప్రదేశాలు చూచుకోవాలిసిందే" పొరుగు రాష్ట్రాలు ప్రాంతాలు ఆంధ్రకు మారి, చక్కు భూములు మద్రాసుకు వచ్చినమాట నిజమేనా అని ఒకరు అడగా "మనమ్యులే మనకు ఆస్తి అదిగా చూస్తే మనకే చాలా లాభం ముట్టింది" అని మంత్రి చెప్పారు.

శ్రీ యస్. కే పళనిస్వామి ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆంధ్రమంచి మద్రాసుకు మారిన ప్రాంతాలను ఒకటాలూకాగా నిర్మించదలచ్చునని అది ప్రత్యేక జిల్లామాత్రం కాకూడదనీ ఆప్రాంతాలను ఏజిల్లాతో చేర్చాలో ముందు ముందు నిర్ణయిస్తారనీ మంత్రి అన్నారు

ఆంధ్ర మద్రాసు తగాదా పరిష్కార విషయంలో కొన్ని వర్గాలకు అసంతృప్తి కలిగినందువల్ల, ఆందోళన జరిగితే యీ సమస్యను తిరుగతోడే అవకాశం ఉన్నదని అనీ, అటువంటి ప్రయత్నం జరిగేలోగా ఉభయప్రభుత్వాల ఒప్పందాన్ని మద్రాసు ప్రభుత్వం అమలు పరచాలనీ శ్రీ కే వినాయకం కోరారు

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇక మీద ఎలాటి పరిహద్దు పర్యవాట్లూ ఉండబోవు ఉభయప్రభుత్వాలూ పరిహద్దు సమస్య విషయంలో శాశ్వతమైన ఒక ఒప్పందానికి వచ్చి, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రాంతీయమండలి సభలో ప్రకటించాయి ఆ సంగతి ప్రాంతీయ మండలి సమావేశ వివరాల పుస్తకంలోకూడా రాయడం జరిగింది అందువేత ఆ ఒప్పందాన్ని తిరుగతోడడమనేది ఉండదు"

తెంగల్పట్టుజిల్లాలోనివివాదప్రాంతాలు కానివికూడా, మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటనలకూ, హామీలకూ విరుద్ధంగా, ఆంధ్రకు మారినవనీ, అలాటి మార్పుకు కారణం ఏమిటనీ శ్రీ కే అన్నజగన్ ప్రశ్నించారు.

మంత్రి భక్తవత్సలం "నేను ఎవరికీ ఏ అభయమూ యివ్వలేదు. యేలాంటి సవాలూ చేయలేదు"

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం "యే ఒప్పందమైనా యిచ్చిపుచ్చుకోనే పద్ధతిపై జరగాలి నేను అన్ని తమిళ ప్రాంతాలనూ కావాలికోరి తెలుగు ప్రాంతాలను యివ్వటానికి సమ్మతించాను పక్షంలో ఒప్పందంయేదీ కుదరదు ఈ సమస్య యిప్పుడు శాశ్వతంగా పరిష్కారమైపోయింది అందుకు సుమనందరం సంతోషించాలి. ఎంత మనకు లాభించిందో ఎంతనష్టపడ్డామనేది యిందులో ప్రధానంకాదు"

అరణియార్ ప్రాజెక్టు నీటిపై ఆధారపడే చాలా ఆయకట్టు భూములు యింకా మద్రాసురాష్ట్రంలో ఉన్నందున ఆ భూములకు నీటిసరఫరా సక్రమంగా కొనటానికి ఏర్పాటుచేయడం జరిగిందా అని ఒక సభ్యుడు అడగా ఆ విషయమై ఆలోచించి సిఫార్సుచేయటానికి ఒక అధికార సంఘాన్ని నేనే నని ఆ సంఘసిఫార్సులను అనుసరించి ఘర్షణలేకుండా సమస్య పరిష్కారం కావుందనీ సభాధ్యక్షుడు అన్నారు

శ్రీ యస్. కే పళనిస్వామి నీటి సరఫరా విషయంలో ఘర్షణలు తగాదాలు ఎందుకు ఉత్పన్నం కావాలి? మనమందరమూ భారతదేశం పౌరులమే కదా ఇలాటి విషయంలో ఒక ప్రత్యేక సంఘాన్ని ప్రభుత్వం ఎందుకు నియమించాలి? ఆంతరంగిక శాఖ మంత్రి భూములకు నీటిసరఫరా కక్షపాతం లేకుండా చూడవలసిందే మనమైనా యిందుకు కారణమా?

మంత్రి -గౌరవధ్యక్షులే యింతకు పూర్వమే సభాభావాన్ని ప్రకటించినందుకు నాకు విచారం కలుగుతున్నది ఈ ప్రశ్నకు నేను తీవ్రంగా నిరసన చెప్పుతుంటున్నాను.

సభాపతి నేనుకూడా ఆ ప్రశ్నను నిరాకరిస్తున్నాను.

శ్రీ యస్. వి ఆదిత్యన్ - ఆంధ్ర మిగిలిపోయిన తమిళులు ఎవరైనా మద్రాసు రాష్ట్రానికి వచ్చి నివాసం ఏర్పరుచుకోదలిస్తే వారికి ప్రభుత్వం సౌకర్యాలిస్తుందా?

మంత్రి -వారు ఆ ప్రాంతాలలో పరాయివారు కాకు పరిపాలనా సౌకర్యం ముఖ్యంగా తృప్తిలో ఉంచుకునే రాష్ట్రాల పునర్విభజనం జరిగింది- అయినా భాషా అల్ప సంఖ్యాకుల విద్య తదితర హక్కుల రక్షణకై ఒక పథకం తయారుచేయడానికి ప్రాంతీయ మండలి మంత్రుల సంఘాన్ని నియమించింది

రుయికోవ్‌కు కొత్త ఉద్యోగం

ఇంకా తేలలేదని కృష్చేవ్ ప్రకటన

మాస్కో, అక్టోబరు 29: మార్షల్ జార్జి ఝుకోవ్ భవితవ్యంపై ఇంకా నిర్ణయం జరుగలేదు కానీ, ఆయన అనుభవానికి అర్హతకు తగిన కొత్త ఉద్యోగం ఆయనకు లభిస్తుంది" అని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ ప్రకటించారు

టర్కీజాతీయ దినోత్సవ పండగ సందర్భంలో ఇక్కడి టర్కిష్ రాయబార కార్యాలయంలో జరిగిన విందులో విదేశాల ప్రతినిధి విశేషులతో మాట్లాడుతూ శ్రీ కృష్చేవ్ పైవిధంగా చెప్పారు

శ్రీ కృష్చేవ్ ఇలా చెప్పారు "మేము ఝుకోవ్‌ను చూశాను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నది ఝుకోవ్‌కు కొత్త ఉద్యోగం ఏమివ్వాలో మేము ఇంకా నిర్ణయించలేదు. అయితే ఆయనకు కొత్తఉద్యోగం తప్పక లభిస్తుంది ఆ ఉద్యోగం సంగతి త్వరలో మీకు ఏమీ తెలియకపోవచ్చు అది ఆయన అనుభవానికి, అర్హతలకు తగిఉంటుంది మనిషి జీవించిఉన్నప్పుడు కొన్ని జీవాణువులు మారుతూ ఉంటాయి వాటి స్థానంలో మరికొన్ని పుటుతూ ఉంటాయి జీవితం సాగిపోతూనే ఉంటుంది"

టర్కీ రాయబార కార్యాలయంలో విందు ప్రారంభమైన తరువాత 45 నిమిషాలకు శ్రీ కృష్చేవ్, సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్, ఉప ప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ వచ్చారు వారి రాక విదేశాల రాయబారులు అందరికీ ఆశ్చర్యం కలిగించివేసింది. గత ప్రపంచయుద్ధంలో రష్యాలో విప్లవోన్నత పైస్థాయి ప్రతినిధులలో ఒకరు అయిన మార్షల్ ఇవాన్‌బాగ్రమ్యాన్ కూడా వారితోపాటు వచ్చారు ఇప్పటికీ కొన్నేళ్ళుగా ఆయన సమాచారం ఏమీ తెలియదు.

ఇటీవల టర్కీపై రష్యా విమర్శ అధికం కావడంచేతను, మార్షల్ ఝుకోవ్ భవితవ్యంపై సోవియెట్ అధ్యక్షులు ఇంకా మంతనాలు సాగిస్తూఉన్న కారణంచేత సోవియెట్ రాయబారులు టర్కిష్ రాయబార కార్యాలయానికి రావడం విదేశాల రాయబారులకు విస్మయం కలిగించింది.

పత్రికలేఖరుల రాయబారులతో మాట్లాడుతూ శ్రీ కృష్చేవ్ ఇలా అన్నారు: "యుద్ధంతోలేవాడు పశువుకాగా యుద్ధంతోకాలేవానిని ఒక్కడికి తోడాడవిత్వండి. యుద్ధం సంగతి మాట్లాడడం ఎందుకు? యుద్ధంకాదు."

మార్షల్ ఝుకోవ్ భవితవ్యంపై శ్రీ కృష్చేవ్ చేసిన ప్రకటన లోగడ శ్రీ వ్యాచెస్లావ్ మాంటోవ్‌ను మంగోలియాలో రాయబారిగా నియమించిన సందర్భంలో చేసిన ప్రకటనవలె ఉన్నదని అనధికారవర్గాలవారు చెప్పారు

ఝుకోవ్ సంగతి అదగా "అది అంతరంగిక వ్యవహారం" మని మార్షల్ బుల్గానిన్ అన్నారు. ఆయన బొల్షోయిలో ఉన్నత సైనికపరిషత్తు అధిపతిగా ఉన్నారు

ఝుకోవ్ విషయంలో జరిపిన తర్కవితర్కాల కారణాలు వివరిస్తూ ప్రకటన చేస్తారా అని ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "అవును, ప్రజలకు వాస్తవం తెలియకుండా మరుగుపుచ్చడం మాకు అలవాటు లేదు. పరిమి పరిహించండి త్వరలోనే మీకు కొంత తెలుస్తుంది"

ఝుకోవ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "ఆయన మాస్కోలో ఉన్నారు. ఆయనకు విదేశాలకు వెళ్లే కోరిక ఏమీ లేదు ఏదైనా ఒక కుటుంబంలో అన్నదమ్ములలో పెద్దవాళ్లు, చిన్నవాళ్లు ఉన్నప్పుడు పెద్దవాళ్ళు ఏమైనా నిర్ణయానికి వస్తే చిన్నవాళ్ళు కాదనడం కాని చిన్న తమ్ములకు తెలియకుండా పెద్దవాళ్ళు నిర్ణయాలు ఏమీ చేయరాదని నేను చెబుతున్నాను"

అంతర్జాతీయ రంగంలో అమెరికా, రష్యా అగ్రపోరదులవలె ఉన్నదని ఆయన చెప్పినట్లుగా రాజకీయవర్గాల వారు భావించారు

అయితే ఝుకోవ్ అమెరికాకు వెళ్ళాలని వత్తిడి విలేఖరులు ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "ఆయన అమెరికాకు వెళ్లడం డెలెసకు ఇష్టంలేకపోయింది ఇప్పుడు పరిస్థితి మారింది తూర్పులో అసాధారణమైన విషయం ఏమీ లేదు ఉపాహారంకు విల్సన్ భవనంలో కూడా మరొకరిని నియమించడం జరిగినది (శ్రీ ఛార్లెస్ విల్సన్ లోగడ అమెరికా రక్షణశాఖ మంత్రిగా ఉన్నారు)"

శ్రీయుతులు కృష్చేవ్, మికోయాన్, బుల్గానిన్ విందకు హాజరైన పత్రికారాజ్యాల రాయబారులు అందరిని పలుకరించారు ఇటీవలి కాలంలో ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరుగలేదు

టర్కీ రాయబార కార్యాలయానికి రావడంబట్టి పత్రికూపీయాలో ప్రాముఖ్యం తగిలట్లు భావించవచ్చునా అనీ, అది శాంతి సూచిస్తుందా అనీ పత్రికా విలేఖరులు ప్రశ్నించారు. "అవును అది శాంతి సూచకమే"నని శ్రీ కృష్చేవ్ సమాధానం ఇచ్చారు

అగ్రనాయకులలో విభేదాలు

రక్షణశాఖమంత్రి పదవినుంచి మార్షల్ ఝుకోవ్‌ను తొలగించడానికి కారణమైన ప్రధాన సమస్యలపై సోవియెట్ కమ్యూనిస్టు అగ్రనాయకులలో విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది

పార్టీ కేంద్రసంఘం ఈ రోజు తెల్లవారుజామువరకు సమావేశం జరిపింది అయినా ఝుకోవ్ భవితవ్యంపై ఒక నిర్ణయానికి రాలేదు సమావేశం సాగుతుంది.

ప్రపంచదేశాల పరిశీలనం దృష్ట్యా రష్యా సైనికరంగంలో అనుసరించవలసిన విధానం గురించే ప్రస్తుతం దర్పలు జరుగుతున్నవని పరిశీలకులు చెప్పారు రష్యా యుద్ధోన్ముఖం కాకుండా మార్షల్ ఝుకోవ్ ఇంతవరకు బాధిస్తున్నారని కొందరు చెప్తున్నారు

బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక వ్యాఖ్య

లండన్, అక్టోబరు 29 సోవియెట్ సాయుధబలాలలోని కమ్యూనిస్టుపార్టీ కూటముల కార్యకలాపాలకు అవరోధం కల్పించడమే" మార్షల్ ఝుకోవ్ తొలగింపు

(5 వ పుట చూడుడు)

మాండలే రైలుపై కమ్యూనిస్టు దాడి

10 మంది మృతి

రంగూన్, అక్టోబరు 29: నిన్న మాండలే దగ్గిర కమ్యూనిస్టు విద్రోహులు ఒక బండిపై దాడిచేసి బాంబులు పేల్చారు ఈదాడివల్ల పదిమంది చనిపోయారు చాలామందికి గాయాలు తగిలాయి

రైలు మాండలేకు ఉత్తరంగాఉన్న మాండయా స్టేషన్ నించి బయలు దేరింది మాండలే సమీపంలో రైలు మార్గంలో బాంబులు పేలాయి మూడు పెట్టెలు పట్టాలుతప్పి ఛిన్నాభిన్నమయి పోయాయి

ఆ పక్కనే పాంచి ఉన్న మరొక కమ్యూనిస్టులు వెంటనే తుపాకులు కాల్చారు రైలులో ఉన్న పోలీసులు కూడా తుపాకులు కాల్చారు కానివారి సంఖ్యకన్న విద్రోహులసంఖ్య చాలా పెద్ది అధమం ముగ్గురు విద్రోహులు యినా చనిపోయి ఉంటారనీ మరికొంతమందికి గాయాలుతగిలి ఉండవచ్చునని అనుకుంటున్నారు ఆపైన విద్రోహులు పారిపోయారు ప్రవేశించి దోపిడీ సాగించారు రైలులో ఉన్న ఒక పోలీస్ ఉద్యోగిని చంపివేశారు

టిటోకు అస్వాస్థ్యం

బెల్‌గ్రేడ్, అక్టోబరు 29 అధ్యక్షుడు మార్షల్ టిటోకు ఇప్పట్లో ఎక్కడికీ ప్రయాణాలు చేయరాదని వైద్యులు సలహా ఇచ్చారు.

పోలియెట్ విప్లవవార్షికోత్సవాలలో పాల్గొనే యుగోస్లావ్ ప్రతినిధివర్గానికి మార్షల్ టిటో నాయకత్వంవహిస్తారని ఇక్కడివారు ఇంతవరకూ అనుకుంటున్నారు

మార్షల్ టిటో కొలదికాలంలో కీళ్ళ వాతంతో బాధపడుతున్నారు క్రింటటి ఏడాది డిసెంబరులో కొన్ని వారాలపాటు ఆయన కీళ్ళవాతానికి చికిత్స తీసుకొన్నారు

తిరిగి ఆకస్మికంగా కీళ్ళవాతం ప్రకోపించిందని చెప్తున్నారు

ఇజ్రేల్ పార్లమెంటులో బాంబు పేలుడు

మంత్రులకు బాగా గాయాలు

టెరూసలెం, అక్టోబరు 29 ఈరోజు ప్రేక్షకుల స్థానంనించి ఒక యువకుడు విసిరిన చేతి బాంబు ఇజ్రేల్ పార్లమెంటులో పేలింది దీనివల్ల ప్రధాన మంత్రి శ్రీ డేవిడ్ బెన్ గురియన్‌కు, విదేశాంగ శాఖమంత్రి శ్రీమతి గోల్డా మీరుకు, మరి ముగ్గురు మంత్రులకు గాయాలు తగిలాయి బాంబుముక్కలు పైకెగిరాయి పలువైపులా పాకక్రమ్మింది మంత్రులుకూర్చునే స్థానాలు రక్తంతో తడిశాయి

గాయాలు తగిలిన మంత్రుల బాధతో మూలుగుతూంటే ప్రేక్షకుల స్థానాలనుండి హాహాకారాలు చెలరేగాయి

ప్రేక్షకులు, నౌకరులు కలిసి ప్రేక్షకుల స్థానానికి పనకపక్కనఉన్న 20 ఏళ్ళ భయస్సుగల డ్యూయిట్ అనే యువకుణ్ణి పట్టుకున్నారు ప్రేక్షకులే యువకుణ్ణి దండివెయ్యకుండా పోలీసులప్పుడుపడ్డారు.

ప్రధానమంత్రికి ఎగిరిపడిన బాంబు ముక్కవల్ల స్వల్పంగా గాయాలు తగిలాయనీ శ్రీమతి గోల్డా మీర్ కాళ్ళకు గాయాలు తగిలాయనీ తెలుస్తున్నది

బాగా గాయాలు తగిలినమంత్రి శ్రీ మోషే సాపిరో ఈయన మతి వ్యవహారాల శాఖమంత్రి శ్రీ సాపిరో తలమీంచి గుండెనించి రక్తం ప్రవహించింది

పార్లమెంటులో విదేశీ వ్యవహారాలపై చర్చ జరుగుతూండగా ఈబాంబు దురంతం జరిగింది

పోలీసులకు దొరికిన యువకుడు పగతీర్చుకోడానికై ఈ విద్రోహచర్య జరిపానని అంగీకరించాడని పోలీసులు అన్నారు.

ఇతడిపేరు మోషీయాకల్ డ్వెక్ ఇతనికి మతిస్థిరం తప్పినదనీ, ఒక పంచత్వరం పూర్వం ఇతడు టెల్ అవీవ్‌లో ఒక అస్పత్రికి నిప్పంటించాలని ప్రయత్నించాడనీ పోలీసులు అన్నారు.

గాయాలు తగిలిన మతి వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సాపిరో పరిస్థితి చాల ప్రమాదకరంగా ఉన్నదని ఈరోజు రాత్రి ఒక అధికార ప్రకటన వెలువడింది ప్రధానమంత్రికీ, విదేశాంగ శాఖ మంత్రికీ చాలా స్వల్పంగానే గాయాలు తగిలాయనీ, వీరిద్దరు అస్పత్రిలో చికిత్స పొందుతున్నారనీ ఈప్రకటన తెలియజేస్తున్నది

రవాణా శాఖమంత్రి శ్రీ మోషే కార్మాల్ కుడిచెయ్యి విరిగింది అంతేకాని ఈయన పరిస్థితి ప్రమాదకరంగా లేదు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ బూర్జిలైకి చాలా స్వల్పంగానే గాయాలు తగిలాయి.

పరిపాలనకు తెలుగు పదాలు

25 గురితో సంఘం

హైదరాబాదు, అక్టో 30 శాసననిర్మాణంలోనూ, న్యాయశాస్త్ర విషయాల్లోనూ, పరిపాలనా వ్యవహారాల్లోనూ, ఇంగ్లీషు పదములకు సరియైన తెలుగు పదజాలాన్ని తయారు చేసే నిమిత్తం, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు తాము అధ్యక్షులుగా, 24 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారికంగా ఈ పదజాలాన్ని ప్రకటిస్తుందనుకో ఆటువంటి సంఘాన్ని నియమించే అధికారం అధ్యక్షునికి ఉంది.

ఇంగ్లీషు పదములకు సరియైన హిందీ పదములను నిర్ణయించేందుకు లోక్ సభ సభాపతి ఇటువంటి సంఘాన్ని నియమించారని, ఈ సంఘం 21 వేల హిందీ పదాలను తయారుచేసిందని శ్రీ కాళేశ్వరరావు తెలియజేశారు.

తెలుగు పదజాలాన్ని నిర్ణయించడానికి సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనను ఈ సభలో అన్ని వర్గాలవారు అంగీకరించారని, ఈ సంఘం నిర్ణయించే తెలుగుపదముల ఫలితంగా, శాసన సభ వ్యవహారం సులభం కాగలదని ఆశిస్తున్నానని శ్రీ కాళేశ్వరరావు చెప్పారు

ఈ సంఘానికి శాసనసభ కార్యదర్శి జి వి చౌదరి కార్యదర్శిగా ఉంటారు సంఘంలో మిగతాసభ్యులు డా బి. గోపాలరెడ్డి (ఆర్థికమంత్రి) కె వి పరమేశ్వరరావు(నీటిపన్నుల మంత్రి) డి పట్టయ్య(కార్మికమంత్రి) పూటూరి సత్యనారాయణ, ఎన్ పరోత్తమరెడ్డి, బార్ల వెంకటేశ్వరరావు, మూడపాటి హనుమంతరావు, లక్ష్మీరంజనం, మల్లింపల్లి సోమశేఖరశర్మ, దేవులపల్లి రామానుజరావు, గిడుగు సీతాపతి, భీమిడిపాటి కాళేశ్వరరావు, పి. వి పరమేశ్వరరావు, ఆర్ వి రామకృష్ణరాజు, రావి బాలనారాయణరెడ్డి, ఎం ఆర్ అప్పారావు, పి రామస్వామినాయుడు, మన్నవ జంగ్ బహదూర్, బోయిభీమన్న, ఎం విఠలరంగయ్య దేవులపల్లి కృష్ణశాస్త్రి, కరూజి బాలనారాయణరావు, డి. వి శివరావు

భద్రాచలం-రుద్రంపూరు మధ్య బ్రాడ్‌గేజి మార్గానికి ప్రారంభం

కొత్తగూడెం గనులలో ఇక అధికోత్పత్తి

[స్వకీయ విలేఖరి]

కొత్తగూడెం, అక్టోబరు 30 భద్రాచలం రోడ్డు-రుద్రంపూరు స్టేషన్లమధ్య (కొత్తగా అభివృద్ధి చెందుతున్న గనుల ప్రాంతం) సు 26 లక్షల ఖర్చుతో 9 మైళ్లు పొడవునా నిర్మించిన బ్రాడ్‌గేజి రైలుమార్గానికి కేంద్ర రైల్వే మినిస్టర్ సూపరింటెండెంటు జనాబ్ రఫీ హైదరీ నేడు ప్రారంభం చేశారు

ఈ రైలుమార్గం నిర్మాణం ద్వారా గనులలో అధికోత్పత్తికి దోహదమిచ్చినట్లయినవని గనుల ప్రతినిధి ఒకరు అన్నారు చాలా దూరంలో పుంటున్న గనుల నుంచి ప్రస్తుతం చిన్న లోరీలలోను, లారీలలోను మార్గమే భద్రాచలం రోడ్డు స్టేషన్ సమీపంలో "స్క్రీనింగ్" యంత్రం వున్నతోటకు బొగ్గు వస్తూవున్నది ఇక యీ ఇబ్బంది తీరుతుంది రైలుమార్గం అటు చివరన కొత్తది "స్క్రీనింగు" యంత్రం ఏర్పాటు కూడా పూర్తి కావస్తున్నది జనవరి నుంచి ఇందులో పని ప్రారంభిస్తారు.

ఇందుమూలంగా ద్వితీయ ప్రణాళికా కాలంలో 30 లక్షల టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి అవుతుంది ఎడ్లవాగుపై రు 8 లక్షల ఖర్చుతో 200 అడుగుల పొడవుగల వంతెన గనులనిర్వాహకులు నిర్మించి వున్నారు. గట్టి పునాదులపై ఏడాదిలోనే ఈ వంతెన నిర్మించగలగడం ఒక విశేషం.

ఈ కొత్త బ్రాడ్‌గేజి మార్గంపై "ఫ్లాగ్" స్టేషన్లు తెరవడం సమంజసం కాదని, ఇది గనులలో ఉత్పత్తి పెరుగుదలకు గనుల నిర్వాహకులు ప్రత్యేకంగా వేయించుకున్న మార్గమనీ జనాబ్ హైదరీ చెప్పారు ఒకవేళ అటువంటి స్టేషన్లు తెరవడం న్యాయమే గనుక అయితే ప్రజల అవసరాలు తీర్చవలసి వుంటే కొన్ని ఇతర చిక్కులు పుట్టిస్తుంటాయి.

దొర్నకల్-భద్రాచలం రోడ్డు మార్గంలో దొర్నకల్లు-కాశీపల్లి మధ్య "బోరారం"ఫ్లాగ్ స్టేషన్ ఒకటిత్వరలో తెరుస్తారని తెలియజేశారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉపాధ్యక్షుడుగా డి ఎస్ రెడ్డి

హైదరాబాదు, అక్టోబరు 30: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా డి ఎస్ రెడ్డిని నియమించారు. మూడేళ్ల పాటు వీరు ఈ పదవిలో ఉంటారు

ఇప్పుడు ఈ పదవిని శాశ్వతంగా నిర్వహిస్తున్న శ్రీ ఎం ఎస్ దొరైస్వామి పదవీకాలం మధ్యలో విరమిస్తారు.

రు 100 లోపు జీతంవారికి సహాయం

సచివాలయ సిబ్బందికి: గోపాలరెడ్డి వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 30 నూరు రూపాయల లోపు జీతం తీసుకొనే సచివాలయ ఉద్యోగులకు, యేదో కొంత ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు.

ఈ సహాయం, కేంద్రం సూచించిన భత్యాలను ఇవ్వడం అయివుండవచ్చు

కాన్‌గ్రెస్‌పెడ్ ఉద్యోగుల జీతాలకు సంబంధించిన అనేకప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల భూమిశిస్తు, పొగాకుబండ పన్ను మొదలైనవాటిల్లో రేపాదాయాన్ని రెండు ప్రాంతాల ఉద్యోగుల జీతాల్లోకూడా రేపాదుందని, వీటన్నింటినీ క్రమేణీ పద్ధతిగా చేసుకోవచ్చునని చెప్పారు

ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఏర్పడబోయేముందు సచివాలయ ఉద్యోగుల భత్యాన్ని జీతంలో కలిపివేసిందని శ్రీ గోపాలరెడ్డి తెలియజేశారు.

భత్యాన్ని జీతంలో కలపకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు ఇది విరుద్ధంకాదా అని ఒకరడగ్గా, "ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం చేసిన ఉత్తర్వులపై ఇప్పటి ప్రభుత్వం తన అభిప్రాయం చెప్పడం మంచిపని కాదని ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు

"రెండుప్రాంతాల ఉద్యోగుల జీతాలూ, భత్యాలలోనూ వ్యత్యాసం వల్ల, ఉద్యోగులలో అసంతృప్తి ఏర్పడివచ్చినందుకు ప్రభుత్వానికి తెలుగు ఎన్ జి ఓ సంఘం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తులుకూడా అందాయి అయితే ఎంతో డబ్బు కావాల్సి వుంటుంది గాబటి రెండు ప్రాంతాల ఉద్యోగులజీతభత్యాలను సమంచేయడం సాధ్యమైనపనికాదు" అని గోపాలరెడ్డి స్పష్టంచేశారు.

భారత రాయబారిపై వ్యక్తిగత దూషణ

కరాచీ, అక్టోబరు 29 పాకిస్తాన్‌లోని కొన్ని పత్రికలు భారత హైకమీషనరు శ్రీ పి సి దేశాయ్‌ని తీవ్రమైన వ్యక్తిగతంగా దూషించినందుకు భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలియజేసింది ఈ అధికారపత్రికాన్ని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయానికి భారతరాయబార కార్యాలయం అందజేసింది శ్రీ దేశాయ్ చేసినపనులంటూ తన పత్రికలు కొన్ని కట్టుకథలను అల్లాయి తూర్పుపాకిస్తాన్‌లోని అతి ముఖ్యులనుండి పాకిస్తాన్ అంతరంగిక రాజకీయాలలోని రహస్యాలను తెలిసికొంటున్నారని తీవ్రమైన ఒక వార్తాపత్రిక శ్రీ దేశాయ్‌పై ఆరోపణ చేసింది ఈ వార్తను ప్రముఖంగా కొన్ని ఉర్దూ, ఇంగ్లీషు పత్రికలు ప్రచురించాయి ప్రత్యేక నియోజకవర్గాలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకే శ్రీ దేశాయ్ తూర్పు ఢాక్కాకు వెళ్ళారని కూడా కల్పించారు శ్రీ దేశాయ్‌ని తిరుపతికంటుకుండి తొలగించవలసిందని భారతదేశాన్ని కోరాలని ఒక ఇంగ్లీషుపత్రిక పాకిస్తాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సంపాదకీయం వ్రాసింది. దక్షిణాఫ్రికా, సింహళదేశాలలో రాయబారిగా ఉండినా శ్రీ దేశాయ్ వ్యవహరించిన తీరును కూడా ఈ పత్రిక విమర్శించింది

హంగరీలో మళ్లీ ఉరిశిక్షలు నిర్బంధాలు

వియన్నా, అక్టోబరు 29 హంగరీలో మళ్ళీ ఉరిశిక్షలు, నిర్బంధాలు, విచారణలు ప్రారంభమైనాయనిహంగరీ నుంచి ఇక్కడికివచ్చే వార్తాపత్రికలవల్ల తెలుస్తున్నది ఇస్తాన్ పాల్టి, వర్కాస్ కొలోమ్‌పార్, ఇస్తాన్ పెలో అనే ముగురు విప్లవ వ్యతిరేకులను ఉరితీశారని ఒక హంగరీ స్థానికపత్రిక వ్రాసింది ఈ ముగురు గతసంవత్సరం అక్టోబరులో ఒక కమ్యూనిస్టు అధికారిని హత్యచేశారని ఆరోపణచేశారు మరి ఒక పోట్ లాస్ కాగీ అనే విప్లవ వ్యతిరేకిని కూడా ఉరితీశారని పైస్థానిక పత్రిక తెలియజేసింది

అరుగురు కమ్యూనిస్టు వ్యతిరేకులను 6మందులకొని 15 సంవత్సరాల వరకు శిక్షలు విధించారట.

టర్కీలో అల్లర్లు

ఇద్దరి మరణం: రిపబ్లికన్ల చర్య

ఇస్తాంబుల్, అక్టోబర్ 29 దక్షిణ టర్కీలోని గజియాన్‌టిప్‌లో, ఇవాళ రాత్రి రిపబ్లికన్ పార్టీ అనుయాయులకి చేలమంది మేయర్ కార్యాలయంపై దాడిచేసి రికార్డులు ధ్వంసంచేశారు ఈ అల్లర్ల లోఒకపోలీసు కాన్‌స్టేబుల్, ఆరేళ్ళపిల్ల వాడు మరణించారు. 7 గురు గాయపడ్డారు

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యాన్ని నియోగించడమైందని, 55 మందిని సైన్యం అరెస్టుచేసిందని టర్కీ అంతరంగికశాఖ ఇవాళ ప్రకటించింది. డెమొక్రటిక్ పార్టీ భవన కార్యాలయంపై కూడా దాడిచేసి, కార్యాలయం కిటికీలు బద్దలు కొట్టారు. మొత్తం ఆరువారంపాడు ఎన్నికైన డెమొక్రటిక్ ప్రతినిధులపై కూడా చేయి చేసుకొన్నారు

గజిటియాన్ ఎన్నికలలో డెమొక్రట్లకు 70781 ఓట్లు, రిపబ్లికన్ పార్టీకి 70550 ఓట్లు వచ్చి, అక్కడి ఎన్నికల పద్ధతి ప్రకారం మొత్తం 10 స్థానాలు డెమొక్రట్లకే వోటవడంతో, డెమొక్రట్లు మోసంచేసి గెలిచారని రిపబ్లికన్లు ఆరోపించారు

"న్యా

గొల్లపల్లి వద్ద మేకలేరుపై ఆనకట్ట

రైతు మహాసభ విజ్ఞప్తి: రాయబారంపంపనిశ్చయం

మోక్షాపేట, అక్టోబరు 24 మేకలేరు రిజర్వాయరు ప్రాంతీ రైతు మహాసభ శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి అధ్యక్షతన జరిగింది

అధ్యక్షులు మాట్లాడుతూ పాదిలి తాలూకాలోని ముఖ్యమైన పరులలో మేకలేరు ఒకటని, ఇది ఏడాది పొడవునా, ప్రవహిస్తుందనీ, గొల్లపల్లి వద్ద ఆనకట్టకట్టి రిజర్వాయరు నిర్మిస్తే 500 ఎకరాలు పారుచేసుందనీ చెప్పారు రవాణా, విద్యా, వైద్య, పారిశ్రామిక యీ ప్రాంతంలో ఏమాత్రం జరుగుండ లేదన్నారు మేకలేరు రిజర్వాయరు పని వెంటనే ప్రారంభించాలనీ, శిస్తులు మాఫీ ఇవ్వాలని కోరారు

శ్రీ రామి రెడ్డి, శ్రీ తుల్లూరి రెడ్డి, మాట్లాడుతూ రోడ్డు పనులకు, బావులత్రవ్వకానికి, శ్రమదానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

మేకలేరు రిజర్వాయరు నిర్మాణానికి అత్యవసరమని తీర్మానించడానికి ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్లాలని నిశ్చయించారు

పేద్ద గరల్సు హైస్కూలు, రాజమండ్రి

శ్రీకాకుళీయిల్ కోర్టులు పోధించుటకు పెద్దపోండ్, లైన్ రైటింగులలో పూర్తి యోగ్యతలు గల కమర్షియల్ ఇన్‌స్పెక్టరు వెంటనే కావలెను స్త్రీ అధ్యర్థి అయినచో ప్రత్యేక దూపబడును పురుషులైనచో, బలమై అయిదు సంలల పై బడినవారి దరఖాస్తు చేయవలెను లోకల్ కోర్టు స్కేలు, గవర్నమెంటు రేటు ప్రకారం డి ఏ యివ్వబడును, ప్రిన్సిపాల్ గారికి దరఖాస్తులు పంపవలెను.

ఆఫీసు ఆఫ్ ది కాంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా

సవరణ ప్రకటన

1957 సెప్టెంబరు 30 తేదీగల ఆంధ్ర పత్రిక 2 వ పేజీ 1 వ కాలములోని DA-629(1) ప్రకటనలో అభ్యర్థులకు "1-8-57 తేదీకి గరిష్ట వయోపరిమితి 25 సంలు" అని ప్రకటింపబడినదానిని 1-8-58 తేదీన 25 సంలు వయస్సుకు మించి యుండరాదు అని చదువుకొనేది మరియు ఈ వయో పరిమితి షెడ్యూల్డు కులములు / తెగలవారికి 5 సంలు వరకు పడలింపబడును కాబట్టి కులపు వరకు సడలింపబడును కాబట్టి అండర్ క్వార్టర్ అకౌంటెంట్లకున్ను కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్లకు 4 సంలు వరకున్ను సవరింపబడును అసాధారణమైన విద్య యోగ్యతలుగల వారి విషయ గరిష్ట వయోపరిమితి 3 సంలు వరకు సవరింపబడును.

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఏలూరు మునిసిపాలిటీ, మునిసిపల్ కమిషనరుగారు, 1957-58 సంలమునకు మునిసిపాలిటీకి అవసరమైన పాయిఖానా తోట్లు (పైట్ పాయిల్ బిన్స్) కట్టడాలు చేయుటకు 11-11-57 తేదీ పగలు 4-00 గంటలవరకు సీలుచేసిన టెండర్లు వాఖలు చేసికొనెదరు వాఖలైన టెండర్లను అదే దినము పగలు 4 30 గంటలకు అప్పట్లో హాజరైయున్న టెండరర్ల సమక్షమున తెరిచి పరీక్షింపబడును. వివరములు గల టెండరు ఫారములు కావలసినవారు ఏలూరు మునిసిపల్ ఖజానాలో పెట్టు 1 టికి రు 1/- వంతున చెల్లించి పొందవచ్చును

టి. కమలవిష్ణు,
కమిషనర్,
మునిసిపల్ హౌస్ ఆఫీసు, ఏలూరు.

టెండరు నోటీసు

కీవుతరం పంచాయితీ ఆఫీసు,
కృష్ణా జిల్లా

ఈ దిగువ సుదర్శింపబడిన పనులు చేయుటకు 7-11-57 తేదీ పాయింత్రం 5 గంటల వరకు కవుతరం పంచాయితీ ఆఫీసులో సీలు చేయబడిన టెండర్ల నిర్ణీతమైన ఫారములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును టెండర్లు అదే రోజు పాయింత్రము 4-00 గంటలకు తెరువబడును టెండరు ఫారము ఖరీదు రు 1-0-0 చొప్పున పంచాయితీ ఆఫీసునుండి పొందవలెను. టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసుపని చేయు కాలంలో తెలుసుకోవలయును

1 కాసూరి వెంకటచలపతయ్య వీధిని క్వారీ రబ్బీషు వేయుట రు 2500/-
డిపాజిట్టు రు 125/-

2 బొబ్బా వద్ద హాథయ్య వీధిని క్వారీ రబ్బీషు వేయుట. రు 2150/-
డిపాజిట్టు రు 107 50

3 స్కూలుకు తూర్పువీధి MT రోడ్డు నుండి జానకిరామయ్య చేరువు వరకు క్వారీ రబ్బీషు వేయుట. రు 8250/-
డిపాజిట్టు రు 162-50

షరా:—పై పనులు రెండు మాసములలో పూర్తి చేయవలయును.

(సం) కోట పాండురంగారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయితీఆఫీసు, కవుతరం 27-10-57

సెనాయ్ నగరంలో సాయి మంటపం

స్వామికేశవయ్య కృషి

మదరాసు, అక్టోబరు 29: సుమారు రెండు వేలమంది ఈనెల 8 వ తేదీన సెనాయ్ నగరంలో సమావేశమై శ్రీ సాయిబాబా సమాధిదినం జరిపారు సభకు శ్రీ ఎస్ రామస్వామిశాస్త్రి అధ్యక్షత వహించారు

స్వామి కేశవయ్య ఛత్రులకు సందేశం ఇస్తూ దేశంలో సాయిబాబా అంటే భక్తిప్రపత్తులు తున్నారు అనేక లక్షల మంది పుణ్యాత్మునీ, మానవకోటిని ప్రేమించాలనీ, భగవంతుడు సర్వాంతర్యామి అనేదే సాయిబాబా సందేశసారమన్నారు

ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, బొంబాయి గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా, రక్షణకార్యదర్శి శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి, స్వామి రామేశ్వరానంద, స్వామి రామదాసు, శ్రీమాలూరి సీతారామరెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను నగరపాలక సంఘం ఉపమేయర్ శ్రీయన్ శంకరన్ చదివి వినిపించారు

స్వామి కేశవయ్య మాట్లాడుతూ మోక్షసాధనకు భక్తియోగం సులభమైన బాట అని అన్నారు ఒకరికొకరియందు మానవకోటియందు ప్రేమ చూపించటమే భక్తియోగం అని స్వామిజీ చెప్పారు

శ్రీ బండి శ్రీ హరిరావుబాయుడు తన ఉపన్యాసంలో తాము ఇన్‌స్పెక్టరుజనరల్ (రిజిస్ట్రేషన్)గా వుండగా అప్పుడు పబ్లిక్ రిజిస్ట్రారుగా పనిచేస్తున్న స్వామి కేశవయ్యతో గల పరిచయాన్ని జ్ఞాపకంచేశారు ఉద్యోగిగా మారుడాక్టరు కేశవయ్యకునిజాయితీకి, దయాప్రవర్తనకు మంచిపేరు వుండేది అనేదే సాయిబాబా సందేశసారమన్నారు

ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, బొంబాయి గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా, రక్షణకార్యదర్శి శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి, స్వామి రామేశ్వరానంద, స్వామి రామదాసు, శ్రీమాలూరి సీతారామరెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను నగరపాలక సంఘం ఉపమేయర్ శ్రీయన్ శంకరన్ చదివి వినిపించారు

స్వామి కేశవయ్య మాట్లాడుతూ మోక్షసాధనకు భక్తియోగం సులభమైన బాట అని అన్నారు ఒకరికొకరియందు మానవకోటియందు ప్రేమ చూపించటమే భక్తియోగం అని స్వామిజీ చెప్పారు

శ్రీ బండి శ్రీ హరిరావుబాయుడు తన ఉపన్యాసంలో తాము ఇన్‌స్పెక్టరుజనరల్ (రిజిస్ట్రేషన్)గా వుండగా అప్పుడు పబ్లిక్ రిజిస్ట్రారుగా పనిచేస్తున్న స్వామి కేశవయ్యతో గల పరిచయాన్ని జ్ఞాపకంచేశారు ఉద్యోగిగా మారుడాక్టరు కేశవయ్యకునిజాయితీకి, దయాప్రవర్తనకు మంచిపేరు వుండేది

ద్రవిడ భాషల పరిశోధన

డాక్టరు హెన్రీ గ్లీసన్ సూచన

అన్నామలైనగరం, అక్టోబరు 28 = భాషా సమస్యలు, భాషల పరస్పర సంబంధం, ఒకభాషపై మరొకభాష ప్రభావం గూర్చిన పరిశీలనకు, పరిశోధనకు తమిళనాడు చక్కటి పరిశోధనా కేంద్రం కావలదు అని ప్రఖ్యాత అమెరికన్ భాషాపేత్తి డాక్టరు హెన్రీ గ్లీసన్ చెప్పారు.

సెప్టెంబరు 27 నుండి అక్కడ అన్నామలై విశ్వవిద్యాలయం, భారత భాషాసంస్థ, పూనా దక్కన్ కళాశాల పరిశోధనాకేంద్రం ఆధ్వర్యాన జరుగుతున్న భాషాగోష్ఠిలో డా॥ గ్లీసన్ విద్యార్థులకు ప్రసంగం చేశారు. గోష్ఠిలో అమెరికా, భారత్, పాకిస్తాన్ నుండి అనేకమంది ప్రొఫెసర్లు పరిశోధకులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులు వారికి అన్నామలై విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుడు శ్రీ టి యం నారాయణస్వామి పిళ్లై అధ్యక్షతవహించారు

తమవాడులో ప్రక్క ప్రక్కనే ఏకభాషా గ్రామాలు వుంటూ పరిశోధనకు అనువుగా ద్విభాషా, త్రిభాషా ఖండాలు అనేకం వున్నాయని డా॥గ్లీసన్ అన్నారు.

"కేవ భాషలు తమిళంతో పాల్గొన్న పర్యాటకు అయినారీ, ఇతర భాషలవల్ల తమిళం ఎంతవరకు మారింది పరిశోధించటానికి వీలు వుంది. ద్విభాషా ప్రాంతంలో నివసించే ఏకభాషా ప్రాంతంలో నివసించే ఏకభాషా గల వేదాను కూడా పరిశీలించవచ్చును ఒక భాషకు మరొక భాష ప్రాబల్యాన్ని ఏవిధంగా తట్టుకోగల్గింది కూడా గమనించవచ్చును. ఇక్కడ వున్నంతగా చిన్న చిన్న ద్విభాషా కూటాలు మరెక్కడా లేవు అన్నామలై విశ్వవిద్యాలయం ప్రారంభించిన ద్రవిడ భాషాశాస్త్ర విభాగం భాషా పరిశోధనకు చక్కటి కేంద్రం కావలదని ఆశిస్తున్నాను ప్రాచీన పత్రాలు, శిల్పం బంధమైన ఇరువు పొరుగు భాషలు తప్ప ప్రాచీన తమిళం మాయమైంది. సరియైన తమిళాన్ని, దానికి దగ్గరిగావున్న ఇతర భాషల పరిశోధన ద్వారా ప్రాచీన తమిళం గూర్చి అమూల్యమైన భాగాన్ని పరిశీలించే అవకాశంవుంది సూక్ష్మంగా పరిశీలించవలసిన కొన్ని భాషలు అంటరాని పాటులో లేవు మళయాళం తమిళానికి సోదరభాష మళయాళం గూర్చి తెలియాలంటే ప్రాచీన తమిళం గూర్చిన పరిజ్ఞానం తెలియకపోతే మనకు సరియైన తెలుగు రాష్ట్రాల పరిశోధనల్లో చిన్న పొరులు అనేకం వున్నాయి. వారు మాట్లాడే తమిళానికి దగ్గర అని కొంతమంది అంటారు మరి కొంత మంది మళయాళానికి దగ్గర అంటారు ఏ భాషా అని తమిళం, మళయాళి మధ్యస్థంగా వుండవచ్చు అందువలన అని ద్రవిడ భాషా పరిశోధనకు చాలా ప్రధాన విషయాలు కూడా ఇందులోకి వస్తున్నాయి" అని డా॥ గ్లీసన్ అన్నారు

పాకిస్తాన్ పాలన ద్వారానాని ఆయన పేద పాధ్యం కాదు. అల్లాగే అవిరిలుంచి దానని మనం మేధుంగా మారి పర్వించివదులు పరస్పరంగా పారిపడ్డపుడు చూడగలుగుతున్నాం అప్పుడుగాని పంటలు పండించి లాభం పొందలేకుండా పున్నాం అల్లాగే భగవంతుని పాన్నిగ్యం చేరటానికి గురువు అవసరం భగవంతుని పమ్మేవారు గురువును కూడా పమ్మాలి గురువును విశ్వసించిన వారికే శాస్త్రాల్లోని రహస్యాలు అవగతమవుతాయి ఈ ప్రపంచం కావడికుండలవలె సుఖదుఃఖ సమన్వయం ప్రపంచాన్నంతా మట్టగల్గినవారు పరాశాలపులు లేకుండా ప్రతుకలలేమో కాని జీవన కరం వచ్చినప్పుడు జీవ దేవాలయానికి వచ్చినట్లుగా పురటుపడి జీవాచిత్రం చూడగానే ఏకాగ్రత పుదురుతుంది భగవదనుభవిపోదపద్యములు స్పృశించినవారే ఈ సంసార పారి కాన్ని తుడగలరని తిరుమంగై పాడు అన్నారు కేవలం పరవశవల్ల మోక్షం రాదని ఆదిశంకరులు చెప్పారు: గురుభక్తి, దైవభక్తి వుంటాయి భక్తవాలి ఉదిపే జ్ఞానాన్ని గురుభక్తితో, దైవభక్తితో చదవాలి మహాపవిత్రమైనదికాదు మాడుమహా సమాధి దినంలేదు కాబట్టి పవిత్రమైనవాడు తను పరకాలన మహాంతోషం జరగాన్నాడని పేర్కొన్నారు. వర్షం ఎల్లా అందరికీ సహాయం చేస్తుందో సత్పురుషులు కూడా యావత్ప్రపంచానికి సహాయపడతారు. దైవీలుకూడా భక్తి వుంటేనే భగవంతుని చేరగలరని చెప్తోంది: భక్తిముందు ధనం, చదువు పనికిరావు మహాత్ములంతా భక్తిని చేర్చారు పవిత్రదేవాల్లో భక్తికి అలవర్చుకోవాలి పాయిబాబా 88 ఏళ్ళు బ్రతుకుట సమాధి పొందారు. ఆయన భగవంతుని యందు నమ్మకం, మానవకోటియందు ప్రేమ వుంచారాన్నారు." అని ఈ సమావేశ శాస్త్రి చెప్పారు

శ్రీ టి పురుషోత్తం, మేనాజరు పక్కరంలో మండపం నిర్మాణానికి భక్తులకు ప్రభుత్వం తోడ్పడగలదని ఆశించారు.

శ్రీ టి రంగల్వరాయ పిళ్లే వందనము లర్పించారు ఆ తరువాత స్వామి కేశవయ్య భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు.

రాష్ట్రవార్తలు

అనకాపల్లి

పట్టణ జనసంఘం ఆధ్వర్యాన ఇటీవల గాంధీమార్కెట్టులో బహిరంగసభ జరిగింది అఖిలభారత జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి, కాందిశీకుల సమస్యనుగూర్చి, పందర్భ ప్రణాళికలనుగూర్చి, గోవాసమస్యనుగూర్చి ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించారు (స్వ వి)

తుని

కాజావారి ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇటీవల వికృతి రాజ్యసమితి దినోత్సవం జరుపుకున్నారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి వెంకటరత్నం అధ్యక్షతన సభ జరిగింది. "సమితి అందరికీ ఉమ్మడిసంపాటుపడుతోంది" అనే విషయంపై విద్యార్థులకు వాగ్వాదపోటీ జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ప్రోత్సహించారు

అమలాపురం

గోష్ఠిసంఘం యానమాస్థాన ఇటీవల వికృతిరాజ్యసమితి దినోత్సవం ఏర్పాటైంది శ్రీ జి వి సుబ్బారావు, శ్రీ పి వి అవధాని "సమితి-మానవుని హక్కులు" అనే విషయంపై వ్యాసం చదివారు. సభాధ్యక్షుడు గత మూడు శతాబ్దాలలో జాతీయ అంతర్జాతీయ భాషలు ఏలా అభివృద్ధిచెందాయో వివరించి సమితి నిర్వహించవలసినదనిని తెల్పారు (స్వ వి)

నందిగామ

వికృతిరాజ్య సమితి దినోత్సవం సందర్భంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల జాయకత్వాన ఈనెల 24 వ తేదీనగంగు ఉత్సవం జరిగింది రెడ్ క్రాస్ సంఘం, సేవాసమాజం ఆధ్వర్యాన శ్రీ కోటేశ్వర ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సభజరిగినది: పిల్లలకు పలకలు బలపాలను జాస్తిరు రంగాచారి పంచిపెట్టారు. శ్రీ పేరి ప్రసంగించారు

పెదపులివర్రు

ఉన్నతపాఠశాల హెడ్ పండిత అధ్యక్షతన జాతీయకళాసమితి శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ఈనెల 16 వ ప్రారంభోత్సవం చేశారు సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి వెంకటస్వయ్య అధ్యక్షత వహించారు శ్రీ ముమ్మనేని లక్ష్మీనారాయణ పరిచయ వాక్యాలు పలికారు శ్రీ నిమ్మగడ్డ రామకోటేశ్వర శాస్త్రి పద్యాలు చదివారు శ్రీ పెనుమర్తి వెంకట సీతారామయ్య ప్రసంగించారు

మచ్చిపాడు

కమాళాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన హిందూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల వికృతిరాజ్యసమితి దినోత్సవం జరిగింది. హాజరు పి వెంకటరత్నం శ్రీ డి రామయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు మహిళా సంఘాలు కార్యదర్శి కుమారి పి. కాన అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు డి. రామయ్య, ఏ మృత్యుంజయరావు సమితి ఆశయాలను వివరించారు విద్యార్థులు వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు పాఠశాల మేనేజర్ శ్రీ ఎం వెంకటాచార్యులు కీలక సమర్పణం చేశారు హాంఘిక విద్యా శాఖోద్యోగిని కుమారి కీర్తిప్రకుమారి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

మైలవరం

బోర్డు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమితి దినోత్సవంలో గ్రామాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్ సత్యనారాయణ సమితి ఆశయాలను వివరించారు శ్రీ ఎస్ ఆర్ వరసింహారావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు శ్రీయుతులు జగన్నాథరావు, కృష్ణమోదలైనవారు కూడా ప్రసంగించారు అనంతరం పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

మార్కాపురం

జూమ్మామసీద్ లో ఇటీవల శ్రీ అబ్దుల్ రహీం అధ్యక్షతన ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవం జరిగింది శ్రీయుతులు మహబూబ్ షేక్, అమానుల్లా ప్రభృతులు ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు శ్రీయుతులు ఆదంపాషాబ్, షేక్ అబ్దుల్ మహమ్మద్, ఎస్ ఎ హాబీబుల్లా మహమ్మద్ పందేరాలను పాటల రూపంలో సభికులకు వినిపించారు జాతీయ యువజన సంఘం కార్యదర్శి శ్రీ హాబీబ్ భాషా వందన సమర్పణం చేశారు (స్వ వి)

శ్రీకాకుళం (కృష్ణా)

పోరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి వి ఎస్ రమాప్రభగారు కీలక పంచ పాలకవర్గ ఉద్యోగిగా బదిలీఅయిన పందర్భంలో పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ మున్నబారి బ్రహ్మానందం వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు శ్రీ రామచంద్ర మూర్తి గుణగణాలను పలువురు ప్రశంసించారు

రాజమండ్రి

రేపాకి రామకృష్ణుని పాండురంగ మాహాత్మ్యం అనే అంశంపై గౌతమీ గ్రంథాలయంలో శ్రీ చెరుకుపల్లి జయదక్షిణేశ్వర ప్రసంగించారు శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి కూడా ప్రసంగించిన తరువాత గ్రంథాలయ కార్యదర్శి శ్రీ తెన్నేటి రామలింగేశ్వరం వందన సమర్పణ చేశారు

కాకినాడ

జిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామి అధ్యక్షతన జరిగిన సభలో తిక్కవరపు మొత్తాలను నిలచిపోకుండ నివారించడానికి విధి విధానాలు ఇవ్వవలసినదిగా ప్రజలకు రెవిన్యూశాఖోద్యోగి మొదటి పభ్యుడు శ్రీ మి. మి సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

విజయవాడ

సాయిబాబా దేవస్థానం పాలకవర్గం ఆధ్వర్యాన ఈనెల 24 వ పాటకచేరీ, పాట్కా ప్రదర్శనలు జరిగినవి శ్రీ ఆర్ రామారావు, శ్రీమతి బాలాత్రిపుర సుందరి పాటకచేరీ చేశారు. కుమారి విజయ పాట్కం చేసింది

బాపట్ల

ఎ బి ఎమ్ ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాలలో వికృతిరాజ్య సమితి ఉత్సవం జరిగింది శ్రీ ఎస్ జార్జి అధ్యక్షత వహించారు శ్రీయుతులు మంత్రి వాది సత్యనారాయణ, కె ఎస్ జేవిడ్, జి కామ్యూల్, భారతుల రాధాకృష్ణమూర్తి, మద్దులూరి రామకృష్ణగారలు ప్రసంగించారు

బందరు

తహసీల్దారు శ్రీ పమిడిమర్రుల సీతారామయ్య పంతులు ఉద్యోగ విరమణ పందర్భంలో కాలూకా గ్రామోద్యోగుల సంఘం విందుచేసింది సభకు కాలూకా గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

కొవ్వూరు

శ్రీ చైతన్య మహాధ్యక్షుడు శ్రీ త్రిదండిస్వామి శ్రీ భక్తి విలాసతీర్థ మహారాజా ఈనెల 17 వ తేదీన ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో చైతన్య ప్రభు సూక్తులను వివరించారు స్వామిజీకి శ్రీయుతులు కేసిరాజు వెంకట నృసింహం, ఆప్పారావు, పి రామలింగేశ్వరరావు గారలు స్వాగతం చెప్పారు స్వామిజీని సభికులకు శ్రీ నృసింహ బ్రహ్మచారి పరిచయం చేశారు

విశాఖపట్టణం

శ్రీ పీఠాపురం కొత్తపురస్థరాజు శ్రీమతి శివపురం కాత్యాయనీదేవి పర్యవేక్షణలో పాలు రామాయణం హరికథ చెప్పారు చివరి రోజున అన్నదానం జరిగింది

చంద్రగిరి

మురగాపురం ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీ వి వెంకటేశం ఉద్యోగ విరమణ పందర్భంలో శ్రీ ఎస్ ఆర్ యోధ్యరామయ్య అధ్యక్షతన పిడ్కోలు సభ జరిగింది ప్రధానోపాధ్యాయుని పామర్థ్యాన్ని పలువురు ప్రశంసించారు విద్యార్థి నాయకుడు వందన సమర్పణ చేశారు

కోరుకొండ

సమాజాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన హిందూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల వికృతిరాజ్యసమితి దినోత్సవం జరిగింది. హాజరు పి వెంకటరత్నం శ్రీ డి రామయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు మహిళా సంఘాల కార్యదర్శి కుమారి పి. కాన అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు డి. రామయ్య, ఏ మృత్యుంజయరావు సమితి ఆశయాలను వివరించారు విద్యార్థులు వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు పాఠశాల మేనేజర్ శ్రీ ఎం వెంకటాచార్యులు కీలక సమర్పణం చేశారు హాంఘిక విద్యా శాఖోద్యోగిని కుమారి కీర్తిప్రకుమారి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

మైలవరం

బోర్డు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమితి దినోత్సవంలో గ్రామాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్ సత్యనారాయణ సమితి ఆశయాలను వివరించారు శ్రీ ఎస్ ఆర్ వరసింహారావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు శ్రీయుతులు జగన్నాథరావు, కృష్ణమోదలైనవారు కూడా ప్రసంగించారు అనంతరం పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు

లోకం ఉన్మాదగృహమయింది

రాధాకృష్ణన్ అభిప్రాయం

లక్నో, అక్టోబరు 28 కొత్త ఆలోచనలు, కొత్త భావాలు తలలకు ఎక్కిపట్టు, విద్యార్థులు, ఎప్పుడు తమ మనస్సులను నిలకడగా వుంచుకోవాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు ఒక ఉద్బోధచేశారు

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ తలలు అన్నారు కొత్త భావాలను, ఆలోచనలను తలకు ఎక్కించుకుంటే, మనస్సు బలహీనంగా వుంటుంది అది పెరగడానికి దోహదం ఏర్పడుతుంది మనస్సులను మూసివేసుకొని, మనం తెలుసుకున్నదే సత్యమైన దనుకోవడం కన్నా, ప్రమాదం ఇంకోటి లేదనికూడా శ్రీ నెహ్రూ హెచ్చరించారు "తలలో అలలలో విద్యార్థులేమి, విద్యార్థి సంఘాలేమి, తీర్మానాలు చెయ్యడంలో గడీ తేరిపోయినాయి పెద్దలమైన మాకే గాకుండా, ఇతర దేశాలలో వారికిగూడా ఉచితరంగా పలహాలు ఇవ్వడం వీరికి బహు పని అయిపోయింది ఇది మాకు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది మీరు నిజముగా, అంతటి సమర్థులే అయితే, ఈ విశ్వవిద్యాలయాలకు రావడమెందుకు? కుర్చీలు వెళ్ళి అయా దేశాలకే పరిపాలించవచ్చు ప్రపంచాన్నే యేలవచ్చు" అన్నారు

"విద్యార్థులు ముందుముందు వహించవలసిన కార్యతలను గమనించి, అందుకుగాను, ఇప్పటినుంచి తమ్ము తాము సిద్ధం చేసుకుంటూ వుండాలి, అందుకు కావలసిన సర్వ సంభారాన్ని సమకూర్చుకోవాలి మీరు దేశంలో పరిపాలనా బాధ్యతలను వహించవలసిన సమయం ఆసన్నం అవుతోంది అందువల్లనే మిమ్మల్ని, పరిపాలనాధర్మాన్ని నేర్చుకోవలసిందిగా కోరుతున్నాను అందుకు ఆత్మనిగ్రహము, క్రమశిక్షణ అవసరం" అన్నారు

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనడం తగదని గూడా ప్రధాన మంత్రి హెచ్చరించారు "చదువుకు నేటి కాలంలో చదువుకోవలసిందే గాని, రాజకీయాలలో ప్రవేశిస్తే, దెబ్బతిని పోతారు" అని విద్యార్థులకు ఆయన సలహాఇచ్చారు రాజకీయాల్లో ప్రవేశించగానే విద్యార్థుల మనస్సు పని చెయ్యడం ఆగిపోతుంది; రాజకీయాలలో మతాతత్వాలవల్ల జాతాలోలు పాకుతూ వుంటాయి. వీటివి పట్టించుకుంటే, విద్యార్థులు జాతిమైపోతారు" అని చెప్పారు

ఇవి నీకాజాల కోరికలు కావని, ఆ కోరికలు అయిపోయినాయని, అదీకాక నిజాజాలవల్ల భువనకార్యాలు పాత్యాలు కావని, అందువల్ల విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను తమ ముందు నిల్పుకొని, గట్టిగా పనిచేస్తూ వుండాలని శ్రీ నెహ్రూ తమ సందర్భంలో విజ్ఞప్తిచేశారు విశ్వవిద్యాలయాలలో వుండగా, విద్యార్థులు, గట్టిగా చదువుకొని తమ మనస్సులను పెంచుకోవాలని కోరారు

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గూడా ఈసందర్భంలో మాట్లాడారు ఆయన తమలాఅన్నారు కోరికలు పొగువుపుకు చేయవచ్చు; పులిని చంపవచ్చు; కాని గాడిదను ఏమి చెయ్యడానికి వీలు లేదు మనిషిలో గూడా కొంత గాడిద బుద్ధి వున్నదని పెద్దలుఅంటూవుంటారు మనిషిలోని బుద్ధికారణానికి ఇదే కారణం అని గూడా అంటారు ఏవో సమ్మకాలు పెంచుకోకూడదు; అంతటితో సర్వము తెలిసిపోయింది అనుకోవడం; ఈగాడిద లక్షణమే మనలో పిడివాదం పెరిగినందువల్ల ఉన్మాదం రెచ్చిపోవడంవల్ల అవతలి మనిషి ఏమి చెబుతున్నాడో, వట్టించుకోకపోవడం జరుగుతోంది అవతలివాడు చెప్పేదానిలో గూడా కొంత నిజంవున్నదే మో మనిషి గూడా మనకు అందువల్ల అనిపిందదు దానిలో ఈ ప్రపంచం ఉన్మాదగృహం అయిపోతోంది ఇప్పటికు ప్రపంచం నీతి పరిగ్గా అట్లాచెప్పుంది అందువల్ల నేను విద్యార్థులను, తమలోవున్న, ఈగాడిద తనాన్ని చంపివేసుకోవలసిందని కోరుతున్నాను

"కొందరు మనుష్యులు అసలుపట్టి ప్రైవేటభూముల్లో నివశిస్తూ వుంటారు వారికి గతమేగాని, ముందు సంగతి పట్టదు పూర్వంకాలంలో మనకిలాగే మృతశిశువులు అనుకుంటున్నట్లు, కులమతి ప్రాంతి దురాభిమానవిధానాలతో కొట్టుకుపోయినట్లు ఎక్కడా కన్పించదు భారతదేశం పంచవృత్తి, శక్తి, స్వర్ణమై, వైశిష్ట్యంతో తొణికిసలాడుతూవుండేది అందువల్లనే, ఆ పూర్వులు భారతదేశం పంచదేశాన్ని, వివిధ రకాలలో ప్రచారం చెయ్యగల్గారు ఇప్పటికి ఇండోనీషియా, కంబోడియా, మొదలైన ప్రాంతాలలో ఎక్కడ చూచినా, అముద్ర కన్పిస్తూ వుంటుంది.

ఈ కులమత దురాభిమానాలు ఇప్పుడు మనకు బంధాలుగా తయారైనాయి వాటిని మనం తెగగొట్టివెయ్యాలి లేకపోతే దేశం అభివృద్ధి కుంటితం అయిపోతుంది అని ఆ అభివృద్ధికి అడ్డం వస్తున్నాయి వాటిని ఇప్పుడు మనం తెగగొట్టకోకపోతే, భారతదేశం భవిష్యత్తుకు ద్రోహంచేసినవాళ్ళం అయిపోతాము"

ఆకాశవాణి

శుక్రవారం, నవంబరు 1

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 కె వా 7-15 కర్ణాటక సంగీతం 7-45 కె వా 8 అం వా 8-15 హిం వా 8-8 తపద్దుక్ హుస్సేన్ 8-45 లలితసంగీతం మ॥ 12 30 భిజన్ 12 50 మ వా 1 స్త్రీసంసార్ (హిందీ) 1-45 సితార్ 1 50 కె వార్తలు

సా॥ 5-30 లలిత సంగీతం 5-45 హిందూస్తానీ సంగీత పాఠం 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా 6-15 గ్రామసీమ 7 కె వా 7-15 గ్రామసీమ 7-30 మద్రాసు విజకె 8 అం వా 9:15 ఉ వా 9 30 లలిత సంగీతం (మద్రాసునుంచి రిలే) 9-50 తపద్దుక్ హుస్సేన్ 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ
(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6 35 ప్రసార విశేషాలు 6-40 భక్తి రంజని 7 కె వా 7-15 టి విల్ ప్రసారాంబ 8 అం వా 8-15 హిం వా

మ॥ 1 సుగమ సంగీత్ 1-30 శాస్త్రీయసంగీతం 1-40 హిం. వా 1-50 కె వా

సా॥ 5-30 వీణ: ఎస్ శ్రీరామమూర్తి 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 గ్రామ సీమ కార్యక్రమం 7 కె వా 7-15 గ్రామసీమ కార్యక్రమం 7-30 మద్రాసు విజకె 8 అం వా, 9-15 తు మ్మెదల పిట్ట 9-30 మద్రాసునుంచి రిలే 9 50 శాస్త

పద్యవిద్యకు రూపమిచ్చి వాల్మీకి ఆదికవి అయినాడు

విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగం

నరసాపురం, అక్టోబరు 28 వేదములలో ఛందస్సున్నా, రామాయణంలో పద్యవిద్యకు రూపమిచ్చి వాల్మీకి ఆదికవి అయినాడని స్థానిక కళాశాల లలితకళాసమితి ఉత్సవాలలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

సభకు శ్రీ కాంపటి కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఇట్లా చెప్పారు "ఆధునిక కవులు స్త్రీని గురించీ, ప్రకృతివిసరించీ చమత్కారంగా, విచిత్రంగా ఎన్ని వర్ణనలు చేసినా - అసలీ వాల్మీకి ఎన్నడో కూర్చిపెట్టినవే మహోత్కృష్టమైన పద్య విద్యకు వాల్మీకి మనకు ప్రసాదించాడు, పన్నయి మహాభారతంలో మొదట హరిహరాన్య అని స్తోత్రంచేస్తూ, పద్యవిద్యకు అద్యుడు, గురువు అని వాల్మీకిని ప్రశంసించాడు పెద్ద విరుదు లేమీ ఇవ్వకుండా పద్యవిద్యకు మొదటివారని వాల్మీకిని పన్నయప్రస్తుతించాడు ఏకవి అయినా కవికి పూర్వశిక్షణలను తీసుకోవలసిందే కూర్పులో భేధం తీసుకు రావచ్చు తన వైలక్షణ్యం వల్ల నేకవిత్వానికి అందకుండాలు వస్తవి"

"రామకథకూడా వేదంలో వున్నది కల్పకల్పమునకూడా రామకథ కూడ నున్నది వాల్మీకి రచించిన రామకథకంటే భిన్నమైన వర్ణన పద్మపురాణంలో ఉన్నది, వేదములలోనే భావములు తప్ప వాల్మీకి పద్య విద్యకు రూపమిచ్చాడు, ఛందస్సుకూడా వేదంలో ఉన్నది,"

"మరి ఛందస్సు వేదములలోఉంటే వాల్మీకి ఏమి సృష్టించినాడు? పద్య విద్యను వేదములలోని పదములకూ, వాక్యములలోని పదములకూ, అర్థము ఎట్లుకూడునో పద్య విద్యవల్ల తెలియును వేదములలో వాక్యార్థము ప్రధానము వాక్యములలో శబ్దార్థము / ప్రధానము. వేదములలో అర్థము స్వరములచేత భాసించును. శాస్త్రీక భాషలో వాక్యాక్షేపము ప్రధానము. తిక్కన గొప్పతనానికి ఇదొక కారణము"

"లక్షణ గ్రంథాలను లాక్షణికులు ప్రశంసించారు వాల్మీకి ఉత్ప్రేక్షులకు అవధి లేదు. లక్షణ గ్రంథములను చదివిన గాని పద్యవిద్య తెలియదు. పాశ్చాత్యులకు విద్య లేదు వారి లక్ష్యము పీసు క్రీస్తు లక్ష్యము వరకూ మాత్రమేపోగలదు భారతీయుల లక్ష్యము మోక్షసాధనమువరకూ పోగలదు అందుకు కాళిదాసు శాకుంతలమే నిదర్శనము. అటువంటి గ్రంథ మింకా లేదు ఇంతవరకూ సృష్టిలో లేదు"

పిల్లల మనోప్రవృత్తులను శ్రీ వి వి వరదాచార్యులు వివరించారు "బడి పంతులు" జీవితగాథనూ, ఎంకిపాట అనూ పాడారు

శ్రీ సత్యనారాయణకు స్వర్ణ పతకాలు వినిపించారు. సమితి కార్యదర్శి శ్రీ ప్రసాదరావు వందన సమర్పణ చేశారు. (స్వ వి)

సోంపేట తాలూకా నుంచి కూలీల వలస

నిరోధించాలని రైతు మహాసభ విజ్ఞప్తి

సోంపేట, అక్టోబరు 24 తిలతంపర ఫిర్కా రైతు మహాసభ తిలతంపర గ్రామంలో నిన్న శ్రీ లాపకోయ్యదొరయి అధ్యక్షతన జరిగినది శ్రీ మన్న యుర్రయ్యవర్మ సభను ప్రారంభించారు.

సోంపేట తాలూకాను కరవు ప్రాంతంగా ప్రకటించి పనులు ప్రారంభించి రైతు కూలీలకు జీవనోపాధి చూపాలని, ఇతర ప్రాంతాలకు వలస పోవడం నిరోధించాని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఋణాల వసూళ్లు తాత్కాలికంగా కాయి దా వేయాలని క్రొత్తగా దీర్ఘకాలిక ఋణాలు ఎకరానికి రు 800 చొప్పున మంజూరు చేయాలని కోరుతూ తీర్మానించారు. పాడిగాం, హంపరాళి మొదలగు నీటి వనరులను వెంటనే ప్రారంభించాలని మూచించారు.

హరిజన క్రైస్తవుల హక్కుల రక్షణ

మంత్రి రంగారెడ్డి హామీ: సహకారానికి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 26: ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి యీ నెల 21 న ఆంధ్ర హరిజన క్రైస్తవ సంఘ సమ్మేళనం చేసింది.

రెవ పి. జాకబ్ రైటిల్ పఠించారు రెవ టి రాజరత్నం ప్రార్థన చేశారు శ్రీ కె. భాస్కర్రావు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆస్కిరట్ల జోసెఫ్ మంత్రికి స్వాగతమిచ్చారు హరిజన క్రైస్తవులకు హరిజనులతో సమాన హక్కులు కలిగించాలని కోరారు

శ్రీ జి జోసఫ్ మంత్రి సేవానిరతిని కొనియాడారు శ్రీ రంగారెడ్డి సమాధానమిస్తూ హరిజన క్రైస్తవుల న్యాయమైన కోర్కెలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధమేనని హామీ నిచ్చారు ప్రభుత్వ కృషికి సహకరించాలని కోరారు. కాంగ్రెసు అండన వుండవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

ప్రాథమిక విద్యపై యాజమాన్యం

కాకినాడ తాలూకా ఉపాధ్యాయుల విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 31: తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రతినిధి మండలి స్థాయీ సంఘాల సమావేశం మొన్న ఉప్పులూరి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది

ప్రాథమికోపాధ్యాయులకు పింఛన్ భీమా, హక్కులు కలిగించాలని వివిధ గ్రాంటు పాఠశాలలోను పనిచేసే ఒకే గ్రేడ్ ఉపాధ్యాయులకు సమాన వేతనాలు మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక విద్యాలయములను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ తీర్మానించారు. ఉద్యోగ విరమణ వయస్సు 60 కు పెంచాలని కోరారు రెండేళ్ళు పనిచేసిన ఉపాధ్యాయులకు క్లాయం చేసి ఇంక్రిమెంటు పొందే అర్హత ప్రసాదించాలని స్థానిక సంస్థలను ఆదేశించవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు

ప్రాతిపదిక విద్యావ్యాప్తి: రాయచోటిలో గోష్ఠి

రాయచోటి, అక్టోబరు 27: ప్రభుత్వం ప్రాతిపదిక శిక్షణ పాఠశాలలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ ఫణేంద్రుడు నేడు ప్రాతిపదిక విద్యా విషయక గోష్ఠికి ప్రారంభం చేస్తూ ద్వితీయ ప్రణాళికలో ప్రాతిపదిక విద్యా ప్రచారానికి చాలా అవకాశాలు కలిగించారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారమిస్తాయనీ చెప్పారు. ప్రతినిధులు వివిధ సమస్యలు చర్చించి తగు సిఫార్సులు చేయవలసిందిగా కోరారు

ప్రతినిధులు ఆరు జట్లుగా విడిపోయి చర్చలు ప్రారంభించారు ఈ నెల 31 వరకు యీ గోష్ఠి జరుగుతుంది శ్రీ యం నాగేశ్వరరావు యీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆంధ్రులు కన్నడులు ఐక్యతతో మెలగాలి

అదవాని, అక్టోబరు 26 దేశీయాంధ్ర ఉపమంత్రి శ్రీ వి యస్ దాకారు మంత్రిశాలయం స్టేషన్ వద్ద కానవ పట్యాలు శ్రీ ఋష్యన్న, శ్రీ రంగన్న గౌడు, జిల్లా అధికారులు ఘన స్వాగతమిచ్చారు. మంత్రిశాలయ ముఖం నిర్వాహకులు శ్రీ యస్ గురు రాజారావ్యులు మంత్రిని పూలమాలా లంకృతుని చేశారు. సంస్కృతీ పాఠశాలను మంత్రి సందర్శించారు

శ్రీ వెంకోబాచార్యులు, శ్రీ నరసరాజాచార్యులు, పద్మావతశాల సమర్పించారు మంత్రికి, వారి భార్యకు పట్టుశాలువ పట్టవస్త్రములు, ఇచ్చి సత్కరించారు

శ్రీ దాకారు ప్రసంగిస్తూ ఆంధ్రులు కన్నడులు, కలసిమెలసి వుండాలని, అన్ని మతాలు, అన్ని జాతులు, ఏకసంగుని దృష్టిలో సమానమేనని చెప్పారు ఆంధ్రులు, కన్నడిగులు, తమకు గర్వకారణమైన విజయ నగర సామ్రాజ్య వైభవాన్ని స్మరించుకోవాలన్నారు. దేశసంక్షేమ కార్యకలాపాలలో అందరూ సహకరించాలని కోరారు.

మంత్రికి శ్రీయుతులు హెచ్ రామలింగారెడ్డి, టి జి తిమ్మయ్య, బుస్సన్న, యం. పోతుప్ప, పి లోకరెడ్డి, హెచ్. వెంకటేశ్వరరావు, బీజ్జోలిచ్చారు.

బాప్టిస్ట్ ప్రచారక సంఘ సమావేశం

ఒంగోలు, అక్టోబరు 27 అమెరికన్ బాప్టిస్టు ప్రచారక కేంద్ర సంఘం (ఆంధ్ర) కర్నూలు సమావేశం మూడు రోజులపాటు జరిగింది.

రెవ కె సి మూర్తి ప్రార్థన స్వాగతమిచ్చారు. మొదటిరోజు శ్రీ టి పురుషోత్తం స్వాగతమిచ్చారు. రెవ జి జార్జి, కె తోపయ్య ప్రార్థనలు నిర్వహించారు. రెవ కె. అబ్రహం సందేశమిచ్చారు.

రెండవరోజు శ్రీ జి రత్నం ప్రార్థనలు నిర్వహించారు శ్రీ యం వరప్రసాద్ శైలిలో తరగతులు నిర్వహించారు. శ్రీ కె అబ్బులోను, శ్రీ పి జార్జి, శ్రీ పి పాల్, మూట్లాడారు రెవ యం. టి కె వార్షిక సందేశమిచ్చారు.

మూడవరోజు శ్రీ జాన్ లైమన్ ఆదివారపు సమావేశం నిర్వహించారు. శ్రీ పి రవివర్మ చర్చిలో సందేశమిచ్చారు

మూడవ కార్యవర్గం ఎన్నుకున్నారు శ్రీ టి పురుషోత్తం (అధ్యక్షుడు) శ్రీ యస్ రాఘవయ్య (ఉపాధ్యక్షుడు) శ్రీ కె జాన్ (కార్యదర్శి) శ్రీ జి జార్జి (రికార్డింగ్ కార్యదర్శి) శ్రీ యస్. పాల్ (కోశాధికారి)

ధర్మాన్నిమర్చిపోయిన ఫలితం చిక్కులు

ఎస్. కె. డే. అభిప్రాయం

తిరుపతి, అక్టోబర్ 26 "సంపదను సంపాదించి, అదనంగా ఉన్న సంపదను అవసరం ఉన్న వారికు ఇవ్వడమే భారతీయ ధర్మం అధర్మాన్ని విస్మరించినందువల్లనే ప్రస్తుతం మనకు ఇన్ని చిక్కులు వచ్చినవి" అని తిరుచానూరు సభలో భారత ప్రభుత్వ సమాచారాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్ కె డేఅన్నారు

కేంద్ర మంత్రి వెంటలోకసభ సభాపతి శ్రీ ఎమ్ అనంతశయనం అయ్యంగార్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ బలరామరెడ్డి, అభివృద్ధిశాఖ అసిస్టెంటు కమిషనర్ శ్రీ సింహాద్రి, పరిశ్రమలశాఖ సహాయ డైరెక్టరు శ్రీ వి సత్యనారాయణ, జిల్లా కలెక్టరు శ్రీ ఎ రామచంద్రారెడ్డి, హైదరాబాదులోని చిన్న పరిశ్రమల సంస్థ డైరెక్టర్ శ్రీ వి వరప్రసాద్ మొదలైనవారు కూడా చిన్న తిరుచానూరు వచ్చారు

తిరుచానూరులో గ్రామసేవకుడి శ్రీ శ్రీ జే శంకుస్థాపన చేశారు. పంచాయితీ బోర్డు తిరుపతి కేంద్ర మంత్రి స్వాగత విసతి ప్రశస్తిని పంచాయితీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ కృష్ణస్వామి సమర్పించారు తిరుచానూరులో ఒక ఆసుపత్రిని, శిశు సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటుచేయించ వలసినదిగా వినతిపత్రంలో కోరారు

సభికులకు శ్రీ జేసు లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ పరిచయం చేశారు ఇప్పుడు నిర్మించబడ్డ పల్లె ఇళ్ళు పక్రమంగా వినియోగించుకోవలసినదిగా గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు తిరుచానూరు దేవాలయం ఎదుట గుమిగూడి విద్యుద్దీపాలు ఏదైనా పరుపాయం ఏర్పాటు చేయవలసినదిగా పంచాయితీ బోర్డుకు శ్రీ అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు తాము ఉచితంగా ఇచ్చిన స్థలాన్ని ఈ మంచిపనికి ఉపయోగిస్తున్నందుకు సంతోషం ప్రకటించారు.

ఇంకా ఇంకా ఆస్తిని సంపాదించాలనే దృష్టేకానీ, ఇతరులకు దానం ఇద్దామనే దృష్టి తక్కువవున్న ఈ రోజులలో ఈ స్థలాన్ని ఉచితంగా ఇచ్చినందుకు శ్రీ అయ్యంగారిని కేంద్ర మంత్రి ప్రశంసించి ఇట్లా చెప్పారు "మన దేశానికి పాశ్చాత్య దేశాలకూ ముఖ్యమైన తేడా ఇదే. బాగా సంపదను సంపాదించి దేశాభివృద్ధికి కొంత ఉచితంగా ఇవ్వడం తరతరాల భారతీయ ధర్మం అధర్మాన్ని మనం విస్మరించినందువలనే మన కు ఇన్ని చిక్కులు వస్తున్నవి భారతీయ సంస్కృతి ఆధారంగా దేశాన్ని పునర్నిర్మించ వారంభించాం విదేశాల నుంచి అనేకమంది మన దేశాలకు వచ్చి మన సంప్రదాయాలనూ, ధర్మాన్నీ అవగాహన చేసుకుని తమ తమ దేశాలలో ఈ సంస్కృతిలో కొంత చేర్చుకోవానికి ప్రయత్నిస్తున్నారు"

"సమాజాభివృద్ధి కార్యక్రమాలనేవి దేశమంతటిలోనూ స్థితిగతులను బాగు చేసేందుకు ఉద్దేశించినవి ఏవో కొన్ని కోర్కెలు కోరాలని మీరు అడిగారు ఆయా పనులకు పరిసర గ్రామాలవారిని కూడా కలుపుకురండి ప్రభుత్వం తప్పకుండా సహాయపడుతుంది"

ఈ సభ తిరుపతి మహిళా సమాజం ఆధ్వర్యంలోని ఆటవస్తువుల ఉత్పత్తి కేంద్రాన్ని కేంద్రమంత్రి చూచారు

పాపాబాయుడుపేట గ్రామంలో కేంద్రమంత్రికి ఇతరులకూ, ఇక్కడి పూసల ఉత్పత్తికేంద్రం అధికారులు శ్రీయుతులు అగర్వాల్, పి కె వి నంబియారుగారలు వ్యాఖ్యానించారు ఆ పరిశ్రమను కేంద్రమంత్రి మెచ్చుకున్నారు

బెంగుళూరులో కృతి సమర్పణ ఉత్సవం

బెంగుళూరు, అక్టోబరు 28 తెలుగు సాహితీ సమితి అధ్యక్షుడు నిన్న కృతి సమర్పణోత్సవం జరిగింది శ్రీ విశ్వనాథశాస్త్రి అధ్యక్షతన వహించారు శ్రీ వి టి కుమారీ సభికులకు స్వాగతమిచ్చారు శ్రీ వై నాగేశ్వరశర్మ తమ "చిత్రకూటము" అను పద్యకావ్యాన్ని శ్రీ రామచంద్రునికి అంకితమిచ్చారు శ్రీ రల్లిపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ విశ్వనాథసత్యనారాయణ, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారల అభిప్రాయాలు చదివారు "చిత్రకూట" కావ్యంలోని కొన్ని ఘటాలు వివరించారు నాటి సాహిత్య కార్యక్రమంలో శ్రీ వి కృష్ణయ్య "అనుకున్నా" అనే హాస్య రచననూ, శ్రీ వి టి కుమార్ "మీనా పెళ్లి" అనే హాస్య వింకథ నాటికను చదివారు

అధ్యక్షులు మాట్లాడుతూ ఉదాత్తమైన ఇతివృత్తాన్ని రసవంతంగానూ, ఉజ్జ్వలంగానూ కావ్యరూపంలో తీర్చి దిద్దిన శ్రీ కర్మ ప్రతిభావ్యుత్పత్తులుగల విద్వత్కవులని, ఈ యువకవిసంస్కృతాంధ్ర భాషల్లో సమాన పాండిత్యి కవితాశక్తులు గలవారని ప్రశంసించారు ఇటువంటి సాహిత్య కార్యక్రమాలు జరగ పుడూ పర్వసంప్రదాయాన్ని పాటిస్తున్న తెలుగు సాహితీ సమితి కార్యవర్గంవారిని అభినందించారు

శ్రీ వై నాగేశర్మగారు ఈ కార్యక్రమ నిర్వహణంలో సమితికి తోడ్పడిన అన్యతులకు, మిగతా సభ్యులందరికీ ధన్యవాదాలర్పించారు

కే శే పెరీఫ్ సాహెబ్

భీమవరం, అక్టోబరు 27 పురప్రముఖులు, జనాబ్ మహమ్మద్ హైదరాలీ పెద్ద కుమారుడు జనాబ్ పెరీఫ్ సాహెబ్ చిన్న వర్గస్థులైనారు వీరి వయస్సు 40 సంవత్సరాలు. స్వ వి

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో అనావృష్టివల్ల ప్రజల దుస్థితి

కొత్తపన్నులు వేయకుండా శిస్తులు తగ్గించాలని లచ్చన్న, చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 28 — వర్షాలు లేకపోవుటవల్ల విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఆర్థికంగా సంక్షోభం ఏర్పడేటట్లున్నదని, అక్టోబరు 18 నుంచి 22 వరకూ ఆజిల్లాలలో తిరిగి స్వయంగా ప్రజల దుస్థితి చూచామని, కూటమంత్రులు డాక్టర్ ఎం చెన్నారెడ్డి, గౌతు లచ్చన్న ఇవాళ సంయుక్తంగా ప్రకటించారు

ఈ దుస్థితి నివారించడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వీరి ప్రకటనలో ఇలా ఉంది:

"ఈ రెండు జిల్లాలలోనున్న కొద్ది జలాధారాలను కూడా సక్రమంగా ఉపయోగపడేట్లు చేయడం లేదు ఫలితం అనేకచోట్ల బాట్లు పడడమే కనబడుతోయింది. బాట్లు పడినచోట్ల కూడా అనావృష్టివల్ల పంటలు పాడైనాయి"

"ఒక్క పరిపాలేగాక, వాణిజ్య పంటలైన చెరుకుసగ, జీడి, వార, కొబ్బరి చెరుకు మొదలైనవి, రాగి, జొన్న కూడా బాగా దెబ్బతిన్నాయి ఈ దుస్థితి మూలంగా, కరువు సంభవించేట్లున్నందువల్ల, కూలీలు ప్రజలు, ముఖ్యంగా కొస్తా ప్రాంతంలోని పాట గడుపుకోడం కోసం ఇతర ప్రాంతాలకు వలస ప్రారంభించారు"

"ఈ రెండు జిల్లాలలోనూ రైతులపై అదనంగా నీటితీర్వ, భూమిశిస్తు ప్రభుత్వం విధించకుండా, ఇప్పుడు కట్టుబడి వలసిన శిస్తునుకూడా పంట పనిన్నిబట్టి తగ్గించాలి జడీ లేకుండా ఋణాలుఇస్తూ ఇదివరకటి ఋణాల వసూలును కనీసం రెండేళ్లపాటైనా వాయిదా వేయాలి"

"ఇదిగాక కొస్తా ప్రాంతపు గ్రామాలలో చాకిధ్యాంతు కూలీలు పెట్టారి, రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలి"

ఇకముందు ఇటువంటి దుస్థితి సంభవించకుండా వంశధార ప్రాజెక్టుతో పాటే చిన్న నీటివనర్ల మధ్యరకం నీటి వనర్ల పథకాలనేకం అమలుజరపాలని కూడా వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజ్ఞానం వినోదం ప్రసాదించేదే కళ

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి ప్రసంగం

నరసాపురం, అక్టోబరు 27: మనస్సును ఆకర్షించి వినోదం, విజ్ఞానం, రెంటినీ ప్రసాదించదగినదే "కళ" అని శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి నిన్న కళాశాలలో లలితకళాసమితి ఉత్సవాల ప్రారంభసభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు

కళాశాలవిద్యార్థి సంఘ యాజమాన్యమున ఇవి ప్రారంభమయినవాయి

సభలు జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ శ్రీయుతులు వేలూరి శివరామశాస్త్రి, పర్వతపల్లి రాధాకృష్ణ, నీలంసంజీవరెడ్డి, పట్టాభిరామారావుయ్య, వి వి రాజమన్నారు, దుర్గిణీదేవిఅరంకేలు, కె ఎమ్ మున్షీ, పి పాలమూర్తి ఎస్ గోవిందరాజులు, చెద్దాడి రామస్వామి, ఎమ్. కాలమురళీకృష్ణ, వి నాగయ్య, ద్వారం వెంకటస్వామి నాయుడు పంపిన సందేశాలను శ్రీ పి. వి కృష్ణరావు చదివారు శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, ఇలా ఉపన్యసించారు.

"మానవుని బుద్ధిని ఆకర్షించి విజ్ఞాన వికాసాన్ని కలిగించేదే కళ నాట్యము, కవిత్వము, సంగీతము, చిత్రలేఖనము, మొదలగు లలితకళలు మనుష్యుకు సంతోషాన్ని కలుగజేస్తాయి మన ప్రాచీనులు కళను ఉపాసించటంలో గల అర్థం మోక్షం పొందకపరలోకానికి ఇవ్వటివారు శాస్త్రీయ సుఖంకోసం కళలను అభివృద్ధిస్తున్నారు కళలో పరిపూర్ణత పొందటానికి మానవజీవితంచాలదు కవితాకళ పటుపడడానికి అపారమైన కృషి ఉండాలి కవిత్వంలోని వ్యంగ్యం గ్రహించదగల పద్యములుంటేగాని కవిత్వానికి సఫలమవదు. కవియందు రసస్ఫూర్తి లేదు తన్మయత్వంలేదు సహృదయుల దగ్గరకి రసస్ఫూర్తి పుంటుంది. దేవతలు నాట్యకళను యజ్ఞంగా భావించి ఉపాసించారు నాట్యకళ చాలా పవిత్రమైనది అందరి చిత్తవృత్తులను సమీకరించి రంజింపచేయగలిగినది నాట్యకళ"

శ్రీ కళా రామకృష్ణశాస్త్రి పుత్రిక శ్రీమతి ప్రియంవద గానకచేరి జరిగింది ఈరోజు ఉదయం జరిగిన సభకు శ్రీ కంగూరి సుబ్బారావు అధ్యక్షత వహించారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ శ్రీ సుబ్రహ్మణ్యం కల్ప వృక్షమనుండి "మారీచునికథ సీతాపహరణము" కావ్యగానం చేశారు శ్రీ వి వి ఎల్ ప్రసాదరావు వందనసమర్పణచేశారు.

అంబాలా, అక్టోబరు 28 జమ్ము కాశ్మీర్ సరద బాధితులు సహాయార్థం పశ్చిమప్రాంతం సైనికులు తమసేవాని కల్వంత్ సింగ్ ఆ దేశాన్ని పురస్కరించుకొని రు 40 వేలు విరాళంగా ఇచ్చారు.

హిందీ అధికారభాష కాదు

దాక్షిణాత్య ప్రముఖుల విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 28 హిందీని భారతదేశం అధికారభాషగా చేయడం తగదనీ, హిందీని బలవంతపరచి చేట్టయితే అది జాతి విభక్తికు దారితీసే బదులు విభేదాలకు దారితీయడం జరుగునని దక్షిణదేశమందలి పలువురు ప్రముఖులు సంతకంచేసి భారత ప్రధానికి ఒక విజ్ఞప్తిని అందజేసినట్లున్నారు

హిందీ అధికారభాష కావడం విషయంలో దక్షిణదేశమున అన్నివర్గాలలో ప్రతిఘటన ఉన్నదని, అయితే రాజకీయవాదులుమాత్రమే గట్టిగా తమ భావాలను బాహాటంగా తెలుపుతున్నారని ఇతరుల ప్రతిఘటన అంత ప్రస్ఫుటంగా బయటకు కన్పించకున్నదని విజ్ఞప్తిలో తెలియజేశారు కాంగ్రెసువారికి సహా మనస్సులో హిందీయడలవాటేపన ఉన్నప్పటికీ క్రమశిక్షణ కట్టుబాటుకు భయపడి తమ భావాలను బాహాటపర్చడం లేదని అన్నారు.

"భారతదేశంలో వివిధ ప్రాంతీయ భాషలున్నప్పటికీ భారతీయ ఐక్యతకు యేమాత్రం భంగం వాటిల్లలేదు ఆ భాషలే భారతీయ సంస్కృతికి దోహదంగా ఉంటూవచ్చాయి అట్టి తరి జాతీయఐక్యత నిమిత్తం హిందీని జాతీయభాషగా కూర్చటానికి యేంఅవసరం వచ్చింది పరిపాలనా సౌకర్యం కొరకు భారతదేశానికల్లా హిందీనిజ్యవహారభాషగా చేయడంవల్ల హిందీ తెలియనిప్రాంతాల ప్రజలను నిర్బంధపెట్టి బాధపెటడమేఅవుతుంది హిందీ మాతృభాషగానివారు అభిమాన నేర్పుకునే పారంగతులుకావడం అంతేగా సులభం కాదు అపుడు హిందీప్రాంతాల ప్రజలకంటే హిందీ తెలియని ప్రాంతాలప్రజలకు ఉద్యోగహోదాల విషయంలో అన్యాయం కలుగవలేదియం ఉండడం సహజం. ఉన్నత సాంకేతిక శాస్త్ర విద్యలు నేర్చుకొనుటకు ఆంగ్లభాష చాలాముఖ్యమై ఉన్నందువలనూ అది ప్రధాన అంతర్జాతీయ భాషగా ఉన్నందువలను దానికిమాత్రమే వేరే భాషను తలపెట్టడం అంత సుందిచిది కాదు. హిందీభాషావాదులు సంఖ్యాప్రాబల్యమును ఆధారంచేసుకొని ఆ భాషను అల్పసంఖ్యాకులపై రుద్దటానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుదం దక్షిణదేశమంతా యీ అధికార విధానాన్ని ప్రతిఘటిస్తోంది భారత ప్రధాని దక్షిణ ప్రాంతం వారి భావాలను అర్థంచేసుకొని యీ అధికారభాష వ్యవహారాన్ని పునరాలోచించాలని కోరుతున్నాము"

ఈ విజ్ఞప్తిని యీ దిగువవారు సంతకాలు చేశారు. శ్రీయుతులు సి పి రామస్వామి అయ్యర్, కె శ్రీనివాసన్, టి యం కృష్ణస్వామి అయ్యర్ పి రాజగోపాలాచారి, యస్ జి మనవాలరామానుజం, యస్ అనంతరామకృష్ణన్, ఆర్. వి కృష్ణయ్యర్, పి ఆర్ శ్రీనివాసన్, ఎ ఎన్ శివరామన్, యస్ వి ఆదిత్యన్, యస్ యస్ వాసన్, టి పదాలివం, భూపా సుబ్బారావు, వి ఎల్. ఎతిరాజ్, వి పి గోపాలరత్నం, యం యస్ ఎ మజీద్ యం సుబ్బరాయఅయ్యర్, ఆర్ కృష్ణమూర్తి, యం కె మణ్ణుగం డాక్టర్ పి. చేతుపిళ్లై, యం యం థట్, శ్రీమతి దుర్గిణీ అరంకేల్, శ్రీమతి యం యస్ సుబ్బలక్ష్మి టి కె మణ్ణుగం, టి కె థిగవతి, ఎ జి. వెంకటాచారి, యస్ ఆర్ వెంకట్రామన్, కె కోదండపాణి పిళ్ళై, ఏ సుబ్బయ్య, యస్ నారాయణస్వామి, పి కె అనంతరాజ్, శ్రీమతి యల్ ఎ. పరిపడియాన్, హెచ్ పి కొఠారి, వి యస్ యల్ నాదన్, యస్. చెల్లపాలు

మదరాసు వార్తలు

మదరాసు, అక్టోబరు 29 శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ శనివారం నాడు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సహాయంతో పాత్రికుటవున్ చెన్నపురి అన్నదాన సమాజం నిర్మించిన నూతన హాలిళ్ళకు ప్రారంభోత్సవం జరిపారు ద్వితీయ ప్రణాళికా కాలంలో 880 జిల్లా ఆశ్రమాలను, 80 రాష్ట్ర ఆశ్రమాలను ఖయిదులనుండి విడుదల యినవారి కోసం నిర్మించదలచినట్లు శ్రీమతి దుర్గాబాయి తెలియచేశారు. సమాజం అధ్యక్షుడు శ్రీ పి వెంకటరమణారావు సమాజం కార్యకలాపాలను వివరించి భవన నిర్మాణానికి రు 50 వేలు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు.

* * *

మదరాసు కాంగ్రెస కమిటీ సమావేశం సుఖ్య మంత్రి శ్రీ కామరాజ్ అధ్యక్షతన సమావేశమై స్థానిక స్వపరిపాలన సంస్కరణల శ్వేతపత్రాన్ని చర్చించారు పంచాయతీ అధ్యక్షుని పంథాయతీ సభ్యులు ఎన్నుకోవాలనే ప్రతిపాదనను, పట్టణ వ్యాపారస్తుల బిల్లును సభ్యులు బలపరుస్తూ మాట్లాడారు

* * *

దక్షిణ భారతవైశ్య సంఘం యాజమాన్యాన ఆదివారంనాడు అన్నామలై మండిరంలో 'మెల్లో' నాటకం ప్రదర్శించారు ఈ సందర్భంలో శ్రీ పి ఆదినేమ ఆయ్యతేను శ్రీ పత్రికపాల బాంకర్ట్రాం ద. భా వైశ్యసంఘం ఉపాధ్యక్షుడు డాక్టరు సి వై అంజనేయులు పెట్టి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో పంటనష్టం

సహాయపడవలసిందిగా విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 26 దీపావళి పండుగ రోజులలో మూడురోజులు తెరిపిలేకుండా కురిసిన వానలకు తూర్పు జిల్లాలో మూగాణి పంటలు ముఖ్యంగా బరీ చాలా దెబ్బతిన్నది ఈ పరిస్థితిని వెంటనే పరిశీలించి రైతులకు తగు మినహాయింపు సౌకర్యం, పన్నపడిన ప్రాంతాలలో రెండవ పంటవేసేందుకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయించ వలసిందిగా ప్రభుత్వానికి పశ్చిమగోదావరి జిల్లాకాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

గురువారం జరిగిన జిల్లాకాంగ్రెసు కార్యవర్గం సమావేశానికి శ్రీ అల్లూరి బాబీరు అధ్యక్షత వహించారు.

అకాలవృష్టి వల్ల మెట్ట ప్రాంతాలలో పంటలు దెబ్బతిన్నవి కనుక ఆ ప్రాంతాలలోని రైతులకు కూడా సత్వరం సహాయ పడవలసినదిగా ప్రభుత్వానికి జిల్లాకాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

పాకిస్తాన్ తదితర ప్రాంతాలకు పసుపు ఎగుమతి నిలచిపోయినందున ఈ జిల్లాలో పండిన లక్షటన్నుల పసుపు నిలవ ఉండిపోయింది ఒక్క పసుపు ధర రు 800 నుంచి రు 60 కి పడిపోయింది రైతులు చాలా నష్టపడవలసి వచ్చింది ఈ సంగతిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళి పసుపు ఎగుమతికి తగు సౌకర్యాలు ఏర్పాటయ్యేటట్లు చూడవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

భూమి సంస్కరణలతో పాటు మిగతా ఆదాయాలకు కూడా గరిష్ట ప్రమాణాన్ని ఏకకాలమందు నిర్ణయించ వలసినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు

శ్రీయుతులు బలభద్ర కృష్ణారావు, వల్లపరాజు వెంకటతిరుపతిరాజు, అదంట పెదగోపాలం గారలను జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగ వర్గంగా ఏర్పాటు చేశారు (స్వ వి)

సినీ టెక్నీషియన్ల సంఘం

మద్రాసు, అక్టోబరు 28: శ్రీ పి. కృష్ణన్ యీనాళ్ ఉదయం కేశాంపేట కాంగ్రెస్ ఆవరణలో జరిగిన సినీటెక్నీషియన్ల సంఘం 14 వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ టెక్నీషియన్లు యింకా ఎక్కువ సంఖ్యలో తమ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. సినిమా పరిశ్రమ యిప్పుడు కష్టమైన స్థితిలో ఉంటున్నదని పరిశ్రమలోని హెచ్చుతగ్గులను ఆర్థిక స్థితిని ధైర్యముతో ఆత్మ విశ్వాసంతోను ఎదుర్కోడం అవసరమనీ అన్నారు

కార్యదర్శి శ్రీ యస్ కృష్ణస్వామి వార్షిక నివేదికను సమర్పిస్తూ యిటీవల ఒక ఏడాదిగా పరిశ్రమ బాగా అభివృద్ధి

ప్రకటన

లేపు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సంచికగా దినపత్రిక వెలువడుతుంది వెల 18 నయాపైసలు
—మేనేజరు

గంటల పంచాంగం

శోభకృత్ సం॥ కార్తిక శు॥ పంచమి 1957 సం॥ అక్టోబరు 31 గురువారం
శు॥ పంచమి పూర్తి గ్రా॥ 11-52 వర్జ్యం 16-20 ● 18-7 వ
శు॥ పంచమి పంచంబరు 1 శుక్రవారం
శు॥ పంచమి 7-31 ధని 14-41 మ్యం 23-47 ● 24-55 వ

ఆంధ్రపత్రిక

ఒక రేయికి రేయికంతకు
కరకర తుద్రియము తన మకరందము కగి జా
కొరుంబి పని పేటుబడికి
కరాయుదము కరమరక్క పతకుం కెండ్
(మహాకవి కవి)

శోభకృత్ సం॥ కార్తిక శు॥ పంచమి
గురువారం

విదేశీ ద్రవ్య పరిస్థితి

విదేశీ ద్రవ్య సంపాదనార్థం ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి, అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలలో జరిపిన సంప్రతింపులు విఫలమూ కాలేదు, సఫలమూ కాలేదు. అమెరికాలోనూ, పశ్చిమ జర్మనీలోనూ భారతదేశ అవసరాలను గురించి అర్థశాస్త్ర ప్రవీణులు, పారిశ్రామిక వేత్తలు పరిశీలనలు సాగిస్తున్నారు జపాన్‌లోకూడా ఇదే విధమైన పరిశీలనలు జరుగుతూ వున్నవి భారతదేశం నుంచి ముడి ఇనుము కొనడానికి, నూలు మిల్లులకు కావలసిన యంత్ర సామగ్రిని ఇవ్వడానికి జపాన్ ఒక సమాధానానికి వచ్చింది. అమెరికా, పశ్చిమ జర్మనీలలో శ్రీ కృష్ణమాచారి కృషి ఫలించ గలదని, అమెరికాలో వివిధపారిశ్రామిక సంస్థలతో సంప్రతింపులు జరిపిన భారత పారిశ్రామిక రాయబార వర్గ సభ్యులు ఆశిస్తున్నారు. ద్వితీయ ప్రణాళిక కార్యక్రమాలను పూర్తిగా అమలు చేయడానికి కావలసిన విదేశీ ద్రవ్యం లభించినా, లభింపకపోయినా ఆ కార్యక్రమాలను అవకాశమున్నంత వరకు పూర్తిగా అమలు జరుపవలసి వుంటుంది ఆదృష్ట్యా ప్రణాళికను కొంత సంస్కరింపవలసి వస్తుందికూడా.

1958—59 వ సంవత్సరంలో విదేశీ ద్రవ్యావసరంగల కార్యక్రమాలను తగ్గించి, ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్రాలకు అప్పుడే సూచించింది' వర్తమాన సంవత్సరంలో ఎంత విదేశీ ద్రవ్యం లభిస్తున్నదో, వచ్చేసంవత్సరంకూడా అంతే లభిస్తుందని కార్యక్రమాలను సంస్కరించాలని సూచించింది. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు ద్వితీయ ప్రణాళికలోకూడా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది ఉత్పత్తిని అధికం చేయాలనే రాష్ట్రప్రభుత్వం రెండవ ప్రణాళికలోనూ నీటిపారుదల ప్రాజెక్టులకే ప్రముఖస్థానం ఇచ్చింది ద్వితీయ ప్రణాళిక పథకాలను పరిశీలించడంలోనూ, సంస్కరించడంలోనూ కేంద్రప్రభుత్వము ప్రణాళికా సంఘమూ వివిధ రాష్ట్రాల వర్తమాన స్థితిని, ఆ రాష్ట్రాలనత్వరాభివృద్ధి ఆవశ్యకతను గమనింపవలసి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ - ఆర్థిక స్థితి అంత తృప్తికరంగా లేదు రాష్ట్రాభివృద్ధికి తలపెట్టిన వివిధ కార్యక్రమాల అమలు కేంద్ర ప్రభుత్వ సహాయం మీదనే పూర్తిగా ఆధారపడి వుంటుంది. ద్వితీయ ప్రణాళిక ఇప్పటి అంచనాల ప్రకారం అమలు జరిగితే తప్ప ఇతర రాష్ట్రాలతో సరిసమానంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందలేదు. తృతీయ ప్రణాళికనాటికైనా రాష్ట్రం స్వశక్తిపై ఆధారపడి వివిధ కార్యక్రమాలను అమలు చేయలేదు. రాష్ట్రాభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు బాధ్యతను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే వహింపవలసి వుంటుంది ఆంధ్ర ప్రభుత్వం తల పెట్టిన ప్రధాన కార్యక్రమాలన్నీ దేశం అంతటికీ ప్రయోజనపడే వన్న విషయాన్ని ప్రణాళికా సంఘం గమనింపవలసివుంటుంది

నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయితే దేశ ఆహార సమస్య పరిష్కారం కావడమే గాక ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికికూడా తగినంత ఆహారధాన్యం ఆంధ్రలో ఉత్పత్తి అవుతుంది. కనుక ఆంధ్రరాష్ట్ర ప్రణాళిక పథకాలను తీవ్రంగా సంస్కరించడం వాంఛనీయంగాదు. త్వరలోనే అమెరికా, పశ్చిమ జర్మనీ, జపానులకు ఆ యా దేశాలు చేయగల ఆర్థిక సహాయం గురించి చర్చించే నిమిత్తం అధికార రాయబారవర్గాలు వెళ్లనున్నవి ఈ రాయబారవర్గాల ప్రయత్నాల ఫలితాలు తెలిసేవరకూ తీవ్రమైన మార్పులను ప్రవేశపెట్టడం సమంజసంగాదు. ఇప్పటికే ఎన్నో పర్యాయములు మార్పులు జరిగినవి. ఎన్నో తగ్గింపులు జరిగినవి మరికొన్ని కోతలను ప్రవేశపెట్టే సందర్భంలో అన్ని విషయాలనూ శ్రద్ధగా పరిశీలింపవలసి వుంటుంది.

ఝుకోవ్‌కు కొత్త కొలువు సంగతి

(1 వ పుట తరువాయి)

గింపుకు ప్రధాన కారణమని బి టి వి కమ్యూనిస్టు వార్తాపత్రిక 'జయ్ హింద్ వర్కర్' మాస్కో విలేకరి శ్రీ జాన్ రసెల్ మూడవగా వ్రాశారు.

ఆయన ఇంకా ఇలా వ్రాశారు: "రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం జాబితా పెలలక్రితం మాలెన్‌కోవ్, కగనోవిచ్, మాలటోవ్ వర్గానికి ఉద్వాసన చెప్పినది అంతకు ముందు నుంచి పదాతి బలంలోని కమ్యూనిస్టు పార్టీ పట్ల కొందరు వైద్యాధికారులు అవలంబిస్తున్న వైఖరి గురించి ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో మార్షల్ ఝుకోవ్ కూడా ఉన్నారు. పదాతి బలంలోని రాజకీయ కార్యక్రమం పార్టీ కేంద్ర సంఘంతో సంబంధం పెట్టకూడకుండా నిరోధించడం జరిగింది"

"పార్టీ అధ్యక్షుడుండలిలో మార్షల్ ఝుకోవ్‌కు పక్షపాతత్వం ఇచ్చిన తరువాత ఈ పరిస్థితి మార్పు కొందుతుందని ఆశించారు. కాని ప్రస్తుతం పార్టీ కూటములకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు కలిగినవని, ఝుకోవ్ అన్ని విధాలా తన ప్రాబల్యం పెంపొందించు కొనడానికి కృషి చేయడం ప్రారంభించారని చెబుతున్నారు.

"ఈ విషయంలో పొలిటిబ్యూరో పదాతిబల రాజకీయ విభాగాధిపతి పార్టీ కేంద్ర సంఘానికి, అధ్యక్షుడుండలికి విజ్ఞప్తి చేశారు మార్షల్ ఝుకోవ్ పెనుకటి వైఖరి దృష్ట్యా నిర్ణయం జరపవలసి వచ్చినది

"శ్రీ ఝుకోవ్ యుగోస్లావియా, అల్బేనియా దేశాలతో పర్యటించినప్పుడు దేశంలో అంతటా వున్న పాయింట్ బలాలలోని పార్టీ కూటములు సమావేశాలు జరిపినవి. ఝుకోవ్ నుతొలగించడానికి అధ్యక్షుడుండలి జరిపిన నిర్ణయాన్ని ఆ కూటములు అన్నిటికి తెలియపరచడమైనది.

"క్రిందటి వారం మాస్కో ప్రాంతీయ పైన్యంలోని పార్టీ కూటములు సమావేశమైనవి పొలిటిబ్యూరో పదాతి బలంలోని ఉన్నత అధికారులు అందరు ఆ సమావేశానికి హాజరైనారు అధ్యక్షుడుండలి నిర్ణయానికగల కారణాలు వివరిస్తూ పార్టీ కార్యదర్శి శ్రీ కృష్చేవ్ ప్రసంగించారు.

"కడుపాతి కేంద్ర సంఘ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఝుకోవ్ అవలంబించే వైఖరిపై ఆయన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది."

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

నెల్లూరు జిల్లాలో చిన్న నీటివనరులపట్ల శ్రద్ధ

ప్రణాళికా సంఘాల్లో ఉపాధ్యాయులు ఉండరు

హైదరాబాదు, అక్టోబరు 29: ఉదయగిరి తాలూకాలో పెద్ద చెరువుకు లోడివాగునుంచి కరకతాల్వను నిర్మించే పథకం అంచనాలు సిద్ధమైనాయని, సాధ్యమైనంత త్వరలో పని ప్రారంభమవుతుందని నీటివనరుల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె వి నరసింగరావు ఇవాళ శాసనసభలో చేసిన మౌఖిక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అప్పాచెరువు దగ్గర కొత్తగా ఒక చెరువును నిర్మించే ఆలోచన ఉందని, ఉదయగిరి తాలూకా కుంగవాసుకు అందనాలు తయారుచేసి ప్లానింగ్ కమీషనుకు పంపడమైందని చెప్పారు

శ్రీ కాళారెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, "కందుకూరు తాలూకాలోని చిట్రగుంట కరకతాల్వ పథకం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడమైంది దీనికి ప్రత్యేకపు, పరోక్షపు ఖర్చులన్నీ చేర్చి 1556 వేలు అవుతుందని అంచనా ఈ అంచనాలను ప్లానింగ్ కమీషనుకు, కేంద్ర జలవిద్యుత్ సంఘానికి పంపడమైంది వారి ఆమోదం రాగానే పని ప్రారంభ మవుతుంది" అని తెలియచేశారు

జిల్లా ప్రణాళిక సంఘాలు

జిల్లా ప్రణాళిక సంఘాలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వం అనుకోడం లేదని, ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ వి. రాజు, శ్రీ కాళారెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా బోధన

ఉన్నత పాఠశాలల్లో వృత్తి విద్యా బోధన విషయం పరిశీలించేందుకని ఐదు గురి ఆంధ్ర ప్రభుత్వం నియమించిన సంఘం, వారానికి మూడు పీరియడ్లు చొప్పున వృత్తివిద్యను అరభారంజాతి నేర్పించాలని సిఫారసు చేసినట్లు, విద్యామంత్రి శ్రీ ఎస్ వి పట్టాభిరామారావు తెలియచేశారు ఈ సంఘం సిఫార్సు చేసిన వృత్తి విద్యలు కుట్టడం, దర్జీపని, కమ్మరం, తోటపని వగైరా

ఈ సిఫార్సులను అమలు జరపడానికి అదనంగా చాలా డబ్బు కావలసి వుంటుంది గాబట్టి, వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వం అమలుజరిపేది, లేనిది చెప్పలేమని మంత్రి అన్నారు

ఈ సంఘం నివేదిక ఆంధ్ర ప్రాంతం పాఠశాలలకు సంబంధించినదే తెలంగాణా పాఠశాలలలో ఈవిషయం పరిశీలించేందుకు ఇంకోసంఘాన్ని నియమించే ఆలోచన ప్రస్తుతానికి లేదు

తేనెటీగల పెంపకం కేంద్రాలు

ద్వితీయపంచవర్షప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తేనెటీగల పెంపకం కేంద్రాలను తొమ్మిదింటిని యేర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది, ఇప్పటికే రాష్ట్రంలో ఇటువంటి కేంద్రాలు కొన్ని ఉన్నాయని తేనెటీగల పెంపకాన్ని పటిష్ట పరిశీలనా పెంపొందించాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు

పశుసంవర్ధకశాఖ డైరెక్టరు నూచించిన తొమ్మిది కేంద్రాలలో- ఒకటి విశాఖపట్నం పాడిపరిశ్రమ క్షేత్రంలోనూ, మరొకటి మహబూబ్‌నగర్‌లోనూ యేర్పాటు చేయడానికి 1956 57 లో ప్రభుత్వం మంజూరు చేసిందనీ, దీనికి రు. 1400 ఖర్చవుతుందనీ, మిగతా 7 కేంద్రాలు ఎక్కడ పెట్టాలో ఇంకా స్థల నిర్ణయం కాలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

మల్లాపురం గ్రామస్థుని శవపరీక్ష

భోజగిరి తాలూకా మల్లాపురం గ్రామస్థుడు బిక్షపతి మరణించడానికి విషకరంగా త్రాగడమే కారణమని, వైద్యపరీక్షలో తేలిందని, రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి కె వి రంగారెడ్డి ఇవాళ శాసనసభలో శ్రీమతి కమలాదేవి ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

పంచాయతీ జరిపించినవారి పేర్లు చెప్పడం క్షేమంకాదని కూడా ఆయన అన్నారు కేసాన్ని సమాధిచేసిన 28 రోజుల తరువాత బయటికితీసి పరీక్ష చేయించడమైందని తెలియచేశారు.

ఒక మంత్రి బదులు ఇంకొకరు చెప్పకూడదా!

హైదరాబాదు, అక్టోబరు 29 కార్మిక గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నకు, సహకార మంత్రి లేవనెత్తుతే కార్మిక మంత్రి జవాబు చెప్పకూడదా అని ప్రతిపక్ష సభ్యులు అడిగినదానిపై ఇవాళ శాసనసభలో కొద్దిగా వాగ్వాదం జరిగింది

సహకార మంత్రి లేవనుకు యీ ప్రశ్నకు జవాబు చెప్పడం బాయిదా వేయగానే ప్రతి పక్ష సభ్యులు కొందరు, ఇది కార్మికులకు సంబంధించినదే గాబట్టి, కార్మిక మంత్రి సభలో ఉన్నారు. ఆయన జవాబు చెప్పకూడదా? అని అడిగారు.

అంతట ముఖ్య మంత్రి, ఏ మంత్రికి ఏ పని అప్పగించాలో "నేను ప్రతి పక్ష సభ్యుల సలహా తీసుకోవాలను కోవడం లేదు" అన్నారు.

గృహ నిర్మాణం సహకార మంత్రికి సంబంధించిన విషయం గాబట్టి ఆయనే సమాధానం చెబుతారు అని విద్యా మంత్రి అన్నారు.

ప్రతి పక్ష నాయకుడు శ్రీ కుందా రయ్య ముఖ్య మంత్రి చెప్పిన మాటలకు అర్థ్యంతరం తెలుపుతూ, ఏ వ్యవహారం ఏ మంత్రి చూస్తున్నారో తెలుసుకోవడానికి సభ్యులకుంది అన్నారు

ఏ మంత్రి ఏ శాఖ చూచేదీ ఇది వరకే ప్రకటించాం అని ముఖ్య మంత్రి జవాబు చెప్పారు.

శాసనసభ సమావేశకాలం

హైదరాబాదు, అక్టోబరు 29 రాష్ట్ర శాసనసభ ప్రస్తుత సమావేశం యీడు కాలంకు కొనసాగుతుందని, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ చెప్పారు

ద్వితీయప్రణాళిక గురించి శాసన సభ్యులు కనీసం ఒక నెలపాటైనా ప్రజలకు వివరించవలసినదిగా శేషప్పుడు ఆ ప్రణాళికను ఎలా అమలుపరచాలో నిర్వహిస్తారు అని శ్రీ భటం శ్రీరాములూ అడిగారు.

శాసనసభ చర్చించదలచిన బిల్లుల జాబితా కూడ సభాపతి చదువుతూ, ఇదివ్వగా తేలిపోవడమున్నది సభ్యులసహకారంపై ఆధారపడిఉంటుంది అన్నారు.

తిరుపతి లభించే వరకు ఉద్యమం!

తిరుత్తని తమిళుల విజయోత్సవాలు

తిరుత్తని, అక్టోబరు 28: తమిళనాడు ఉత్తరసరిహద్దు రక్షణ సంఘం అధ్వర్యాన "తమిళుల విజయం" అంటూ ఒక ఉత్సవం మొన్న జరిగింది శ్రీ టి కిరణయ్యర్ అధ్యక్షతన సమావేశం

శ్రీ శివజ్ఞాన గ్రామణి మాట్లాడుతూ పుట్టూరు తాలూకాతోబాటు పడిపోగడడం తిరుపతిలో తమిళనాడులో కలిసేందుకు ఉద్యమం జరిగిస్తుందనీ, అప్పుడే తమ ఆశయం నెరవేరినట్లవుతుందనీ అన్నారు 94 వేలసంఖ్యతో, 220 చ. మైళ్ల విస్తీర్ణంగల భూభాగాన్ని ఆదివులతో కూడిన నిస్సారమైన భూమిని ఆంధ్రకు ఇవ్వగా, 240 వేలజనసంఖ్య, 402 చ మైళ్ల విస్తీర్ణంగల, సారవంతమైన భూభాగాలు ఆంధ్రనుంచి లభించాయనీ, కూర్చల్లడించుకున్నారు ఇది అమూల్యమైనవిజయమని చెప్పారు

ఆ తరువాత కిరణయ్యర్ జ కిరణ్, శ్రీ కె విజాయకం అధ్యక్షతన సహించారు. శ్రీ యం కుప్పుస్వామయ్యర్, వి కె శివాపోదారి, అండి మునుస్వామి, యస్. మల్లుకృష్ణయ్యం, ఇయస్ త్యాగరాజముదలి, టి యం తిరుమలపిళ్లై ప్రసంగిస్తూ ఆంధ్రులను తీవ్రంగా విమర్శించారు అధ్యక్షులు సభా కార్యక్రమాలు ప్రారంభించారు. తిరుత్తని ఆంధ్రులకర్మాలు, హైదరాబాదు, ఢిల్లీయాత్రలు విరుపయోగమైనవని హేళనగా అన్నారు తాలూకాలోని ఆంధ్ర ప్రముఖులను గురించి అసభ్యకర ప్రసంగాలు చేశారు (స్వ వి)

నాయకర్ 'సంహార కార్యక్రమం'

దాతార్ హెచ్చరిక

కెంగుటూరు, అక్టోబరు 30: బ్రాహ్మణ సంహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామంటూ ఇటీవల ద్రవిడ కజగం జాయింటుకు శ్రీ ఇ వి. రామస్వామి నాయకర్ చేస్తున్న ప్రకటనలు కేంద్ర చేయ వ్యవహారాలసహాయ మంత్రి శ్రీ వి యస్ దాతార్ తీవ్రంగా విమర్శించారు.

శ్రీ దాతార్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో జారీచేసిన కరపత్రంలో విడుదలలు కాంతి భద్రతలకు చేటు కలిగించేవిగా వున్నాయని చెప్పారు.

"ఆ ఉపన్యాసం కాదు దృష్టికి వచ్చింది. అటువంటి ప్రకటనలు చేయటం చాలా విచారకరం అందువలన దేశానికి తీరని అపచారం చేసినవారవుతున్నారు. అవసలఆలోచనలు ఆవిధంగా నడవటం, దానిని బహిరంగం చేయటం దుష్టంగా, అసహ్యంగావుంటుంది

అయితే దర్శ తీసుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వం గనుక కేంద్ర ప్రభుత్వం కల్పించుకోలేదు కేంద్రం సహాయమయితే సలహా ఇవ్వగలదు. సమయం వచ్చినప్పుడు అవసరమైన దర్యలను మదరాసు ప్రభుత్వం తీసుకుంటుందనే విశ్వాసం కూడ వుంది" అని శ్రీ దాతార్ అన్నారు.

పచ్చారపల్లి ప్రాథమిక పాఠశాల

రామిరెడ్డి సోదరుల ఔదార్యం

ఆలూరు, అక్టోబరు 26: పచ్చారపల్లి గ్రామంలో శ్రీ పోలకార్యి రామిరెడ్డి, వారి సోదరులు చేసిన ధనసహాయంతో నిర్మితమైన ప్రాథమిక పాఠశాలా భవనానికి తుంగభద్ర ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టరు శ్రీ వై పిచ్చిరెడ్డి ఈ నెల 20 న దయం ప్రారంభించారు.

శ్రీ పాచ. రామలింగారెడ్డి సభాధ్యక్షత చేశారు ఆలూరు అభివృద్ధి కేంద్రం అధ్యక్షుడు జనరల్ బహిరంగసభ జరిగింది

పాఠశాల భవనానికి స్థలం విరాళం

నెమకలులో 19 రేడిన ప్రాథమిక పాఠశాల భవనానికి పిచ్చిరెడ్డి కంప్ స్థాపన చేశారు భవనానికి సమీపంలో చేలు విలువచేసే స్థలాన్ని శ్రీ ఎ నరసింహారెడ్డి, వారి భార్య శ్రీమతి సుభద్రమ్మ, ఉచితంగా ఇచ్చారు

గ్రామంలో విద్యుద్దీపాలకు ప్రారంభం జరిగింది పంచాయతీబోర్డు, పాఠశాల భవనసంఘం, వ్యాగతి పత్రాలు సమర్పించారు. ఆలూరు కాలాపంచాయతీ సంఘం, నెమకలు శ్రీ శారదా నాట్యమండలి, నృత్యనాటక వినోద ప్రదర్శనలు చేశారు

బాలకళా పరిషత్తు

తెనాలిలో ఏర్పాటుచేసే కృషి

తెనాలి, అక్టోబరు 27: తెనాలిలో బాలకళా పరిషత్తును ఏర్పాటు చేసేందుకు ఈనెల 26 న డాక్టరు దండ్రమాలి పట్టాభిరామయ్య, అధ్యక్షతన జరిగిన కళాకారులు, రచయితల సభలో తాత్కాలిక సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు శ్రీ ఎ గోపాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు డాక్టరు పి పట్టాభిరామయ్య, ప్రధాన కార్యదర్శి—శ్రీ ఆర్ రామిరెడ్డి, సహాయ కార్యదర్శి—శ్రీ ఎస్ కోటేశ్వరరావు, కోశాధికారి—శ్రీ ఎస్. ఉమామహేశ్వరరావు ప్రధాని శ్రీ పెద్దాపురం జన్మదినోత్సవం సందర్భం 14 న బాలకళా పరిషత్తు ప్రారంభోత్సవం జరిపించాలని నిర్ణయించారు పత్రికలకు సంబంధించిన కళాకారులు పత్రికలలో పాంథిక పాంపర్యవృత్తి కాదు కళ్లలను / పెంపొందించి తిరుగుణంగా శక్తిమంతంగా చాలనూ, ప్రదర్శనలనూ జాతక ముందిరాలకు నిర్వహించడం బాలకళాపరిషత్తు లక్ష్యంగా నిర్ణయించారు. పిల్లలకు ఉపయోగపడే పత్రికలనూ పుస్తకాలనూ కరపత్రాలనూ ప్రచురిస్తారు శ్రీ ఆర్ రామిరెడ్డి వందన సమర్పణచేశారు.

అధికోత్పత్తికి కృషి చేయాలి

యస్. కె. డే. విజ్ఞప్తి

నగరి, అక్టోబరు 26: సమాజవికాస కార్యక్రమాలశాఖ మంత్రి శ్రీ యస్ కె. డే నిన్న పరమేశ్వరమంగళం గ్రామంలో నగరి సమాజవికాసకేంద్రం అధ్యక్షతన నిర్మించిన మురుగునీటి కాలువకు ప్రారంభం చేశారు.

శ్రీ యం అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు ప్రస్తావించారు. శ్రీ డే ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి పరఫరా గ్రామాలలో ఎక్కువ పల్లపులు వస్తున్నవనీ, అయితే ఆహారపంటల అధికోత్పత్తికై నీటి కాలువకు అవసరమైనవి పంపిణీ చేసినా మనకు కావలసిన యంత్రసామగ్రి దిగుమతి కావటంలేదని చెప్పారు దేశాభ్యుదయానికి అందరూ సహకరించాలని పంచాయతీ రాజ్యస్థాపనకు కృషి జరుగుతోందనీ అన్నారు.

కుమారి రమణి భరతనాట్యం చేసింది

పెనుముంది మురుగు కాల్వ అభివృద్ధి

తెనాలి, అక్టోబరు 27: కృష్ణా పశ్చిమడెల్టా నీటివనరుల సలహాసంఘం యీ నెల 19 న సమావేశమైంది. శ్రీ వి వి. శివయ్య అధ్యక్షతన సమావేశం

పెనుముడి మురుగుకు సంబంధించిన పోరంబోకులను కొందరు ఆక్రమించుకున్నందున కాల్వలో నీరు సరిగా ప్రవహించడంలేదనీ, యీ ఆక్రమణల తొలగింపుకు రెవిన్యూ అధికారులను కోరాలనీ నిర్ణయించారు.

మురుగుకాల్వ అభివృద్ధికి కాలఖర్చు రు 60 వేలు రేపల్లె పురపాలకులు భరించాలని ఇది పటణానికి చాలా లాభదాయకమని సూచిస్తూ తీర్మానించారు

సి. యం. త్రివేది

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రక్షణ పరిషత్ సభ్యుడుగా పదవీస్వీకరణ చేసిన శ్రీ సి యం త్రివేది నీటి పారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాలు చూస్తారని తెలుస్తోంది.

సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య ఏర్పాటు కావాలి

కేంద్ర సహకార మంత్రి సలహా

ఏటికొప్పాక, అక్టోబరు 29. "దేశంలోని సహకార పంచదార ఫ్యాక్టరీలన్నీ, బొంబాయి రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీల సమాఖ్యవలె ఒక సమాఖ్యను ఏర్పాటు చేసుకోవాలి ఈ సూతనసంస్థ ప్రస్తుతం వ్యవసాయశాఖ అందచేస్తున్నట్లుగా నిపుణుల సలహాలు, ఉక్కు, సిమెంటు, ఆర్థిక సహాయం (పరిశ్రమల ధనసహాయ సంస్థనుంచి) మొదలైనవాటినికూడా లభింపచేయటానికి పూనుకోవటం అవసరం" అని కేంద్ర ప్రభుత్వ సహకారశాఖా మంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశముఖ్ ఇక్కడ అఖిలభారత సహకార పంచదార ఫ్యాక్టరీల ద్వితీయ గోష్ఠిని ప్రారంభిస్తూ సలహా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: చాలా రాష్ట్రాలలో కేంద్రమార్కెటింగ్ సంఘాలు ఇప్పుడు ఉండనే ఉన్నాయి. ఈ సంఘాలు స్వల్ప కిమీద నిలువ నిలిచిపోకుండా దేశానికంతటికీ ఒక మార్కెటింగ్ సంఘాన్ని ఏర్పాటు చేయటం అవసరమని నేను భావిస్తున్నాను ఈ జాతీయ మార్కెటింగ్ సంఘం అంతర్రాష్ట్ర వ్యాపారం లోనూ, విదేశీ వ్యాపారంలోను కూడా రాష్ట్ర సంఘాలకు సహాయపడుతుంది దీనిని మీ అందర్ని సహకారంతో త్వరలోనే నెలకొల్పగలమని ఆశిస్తున్నాను"

"పెద్ద పరిశ్రమలను సహకార పద్ధతి మీద ఏర్పాటు చేయకపోవటమే ఇప్పుడు జరిగి చేస్తున్న సహకార పంచదార ఫ్యాక్టరీల అనుభవంతో తెలుసుకో గలుగుతాం. ఈ ఫ్యాక్టరీలు ఎప్పటికప్పుడు సభ్యుల సహకారాన్ని సంపాదించి గలిగితే సహకార జనవాణి బిల్లులను, తేయ్యకోటే యంత్రాలను కూడా నెలకొల్పటం కష్టమైన పనికాదు. కూటమవరకి 50 సహకార పంచదార ఫ్యాక్టరీలున్నా అంటే కాటికి ప్రతి సంవత్సరం 50 లక్షల గోనె సంచులు కావలసివస్తాయి. నిజంగా ప్రతిఏడూ ఇన్ని సంచులు తయారు కావలసిన అవసరం కలిగితే, మొత్తం ప్రాంతంలోని జనవాణి రైతులకు ఈ ఫ్యాక్టరీల వల్ల ఎంతో మేలు కలుగుతుంది"

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు విరివిగా ఉత్పత్తి అవుతుంది ఈ పొగాకువల్ల దేశానికి అమూల్యమైన విదేశీ ద్రవ్యం లభిస్తుంది. అయినప్పటికీ పొగాకు పండించేవారు ఎప్పుడూ ఆందోళనతోనే రోజులు గడపవలసి వస్తోంది. ఈ పరిస్థితులలో రైతుల శ్రేయస్సు తగ్గ ప్రతిఫలం లభించదు. అందువల్ల నీరసంకాకలసి సహకార సంఘాలను ఏర్పాటుచేసుకుని తమ సొంత "లీడ్రియింగ్" యంత్రాలతో పని జరుపుకోవాలి. నిలువేటి సహకార పద్ధతిమీద సిగరెట ఫ్యాక్టరీలు కూడా నెలకొల్పగోవటం మంచిది కనుక సంస్థలన్నీ ప్రభుత్వవ్యాపార సంస్థల్వారా పనిచేయనున్నవి ఎగుమతి చేయాలి దేశంలో పొగాకు వాడ సహకార కాలువ్వెలున్నదూరాలు దిందటమే సహకారోద్యమం యొక్క ఆశయం"

"1956 జూన్‌నుండి సాంతానికి దేశంలో 150 వేల పెట్టుబడి సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. 1955 56 సంవత్సరంలో ఇవి 49 కోట్ల రూపాయలకు పెట్టుబడి పెట్టాయి సుమారు తొలిత్రిమీద రు 750 కోట్లు పెట్టుబడికావాలని అందనా 1956 57 సంవత్సరంలో దాదాపు రు 70 కోట్లు కావలసి ఉంటుంది"

"సహకార సంఘాల పెట్టుబడి ధనం కంటేరైన రైతులకే ఎక్కువగాకు లభిస్తోందని చాలా కాలంగా ఫిర్యాదు లొస్తున్నాయి ఇందుకు కారణం ఆ రైతులవద్ద జామీను ఇచ్చేందుకు భూమి లేకపోవటమే ప్రభుత్వం ఇప్పుడు పెట్టుబడి వసతులు పేదలైనంత ఎక్కువమంది రైతులకు కలిగించే ఉద్దేశంతో ముందు వచ్చేపంటమీద డబ్బు ఇవ్వాలని నిశ్చయించింది ఈ పద్ధతివల్ల ఇదివరకు పెట్టుబడి లభించనివారికికూడా ఇప్పుడు లభించటమే కాక సహకారోద్యమంలో ప్రతివారికీ స్థానం ఉంటుంది"

"1960-61 సంవత్సరాంతానికి దేశంలో సహకారపద్ధతిపైన 50 పంచదార ఫ్యాక్టరీలు పెట్టాలని భావించాం (దీటిలో 15 ప్రథమ ప్రణాళికాకాలంలోనూ, 85 ద్వితీయప్రణాళికా కాలంలోనూ) ఇప్పటికే 88 ఫ్యాక్టరీలకు అనుమతులివ్వటం జరిగింది ఇంకా 12 ఫ్యాక్టరీలకు అనుమతించవలసి ఉన్నది అనుమతించిన వాటిలో 8 ఫ్యాక్టరీలు అప్పుడే పని ప్రారంభించాయి. విదేశీ ద్రవ్యం ఇబ్బందులవల్ల అనుకున్న ప్రకారం కార్యక్రమం కొనసాగకపోతే, వినుసుబట్టి కొలవ్యవధిని పొడిగించుకోవలసి వస్తుందేమో ఈలోగా చిన్న గానుగలు లాంటివి ఏర్పాటుచేసి చెరకు ఉత్పత్తిదారులకు వెంటనే ఉపయోగపడే పద్ధతిని చూపాలంచాలని యత్నిస్తున్నాను"

సుదరాసు, అక్టోబరు 30: ఎగుమతుల ధీమాపంచ్ద్వారా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి కపూర్ 27 రేడిన ఇక్కడికి వచ్చారు. ఆయన మదరాసులో సమావేశం 2 వ రేదివరకు వుంటారు అంతివరకు ఎగుమతి వ్యాపారస్థులను, పంపిణీలు కలుసుకొని వారికి ఎగుమతుల ధీమాపంచ్ద్వారా ఎగుమతి వ్యాపారాభివృద్ధికి లభించే సహాయాన్ని వివరించారు.

పంత్‌కు 'భారతరత్న' ద్వారం నాయుడుకు పద్మశ్రీ

న్యూఢిల్లీ, అక్టోబరు 29 రాష్ట్రపతి కార్యాలయం ముఖ్య పండిత గోవింద వల్లభపంత్ ఇవాళ రాష్ట్రపతిభవనంలో జరిగిన విందుప్రదర్శనోత్సవంలో 'భారతరత్న' బిరుదాన్ని స్వీకరించారు. కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రాల అభివృద్ధి విషయంలో అమోఘంగా కృషి జరిపినవారికీ, అత్యుత్తమ ప్రజాసేవకునికీ మాత్రమే ఈ బిరుదు లభిస్తుంది

ఇంకా 27 గురు పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ బిరుదులు అందుకున్నారు

పద్మశ్రీ బిరుదు లభించినవారిలో ప్రముఖ ఫిలేలు వి ద్వారం నుల శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు ఉన్నారు.

ఈ ఉత్సవానికి రాష్ట్రపతి భవనంలోని దర్బారు మందిరాన్ని మనోహరంగా అలంకరించారు. శ్రీ పెద్దూ, డాక్టర్ సర్వేపల్ల

విశాఖపట్నం అడిషనల్ డి॥ ముంసిఫ్ కోర్టు

O S 182/57

వాది -The Vizagapatam Municipal Council represented by its Executive Authority, the Commissioner

ప్రతివాదులు -1 శ్రీ తడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం, 2 యీ విశ్వేశ్వర రావు, 3 శ్రీ వి కాశీకృష్ణ I C S

3 వ ప్రతివాది శ్రీ వి కాశీకృష్ణ I C S గారికి వారా నోటీసు

యీ నెంబరు ప్రతివాదులు తెలుపునది, విశాఖపట్నం Town మహారాణిపేట వార్డు,మహారాణిపేటలో నెం 916/1818 నంబరు గలిగినటువంటి భూమికి, ప్రతివాదులు వాదిగారికి యివ్వవలసిన పన్నులు 148 63 వ పైచిలుకు పై నెంబరున వారా బాకాలు చెల్లించారు 3 వ ప్రతివాదికి నోటీసు వారా నోటీసు నిమిత్తం 3 11-57 తేదీకి వాయిదా వేయబడియున్నది. 3 వ ప్రతివాది చదరు తేదీని పై కోర్టులో వగలు 11Kంటలకు హాజరు అయి ఆక్షేపణ యున్నయెడల మరియు చెప్పుకోవలెను లేనియెడల చదరు దావా 3 వ ప్రతివాది పరోక్షమందు విచారణ కొనబడును

ఆర్ వి. రమణ వాది అడ్వకేటు

విశాఖపట్నం 13 10 57

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

మద్రాసు సిటీ ఉత్తర భాగమున పనోయారమును సర్వీసులు చేయుటకుగాను దక్షిణరైల్వేవారు టెండర్లను నిర్వయించిన ఫారంలో కోరుచున్నారు

(1) మద్రాసు సెంట్రల్, పెరిన్ బిడ్డీ, వాకలిపేట, రాయపురం, మద్రాసు బీచ్ రైల్వేస్టేషనులలోఅందు కొనబడిన హార్బిల్సు మరియు/లేక గూడ్సును మద్రాసు సెంట్రల్, పెరాంబూరు మద్రాసు బీచ్ రైల్వేస్టేషనులకు, హు లకొ టా క్సు గూడ్సు షెడ్డుకు చేరవేయుట.

(111) మద్రాసు సెంట్రల్ స్టేషను మరియు మద్రాసు పెరాంబూరు స్టేషను, మరియు మద్రాసు సెంట్రల్ స్టేషన్ మరియు పెరిన్ బిడ్డీ స్టేషనుల మధ్య హార్బిల్లు మరియు/లేక లగేజి మార్పు పనులు చేయుట.

(IV) నిజాబ గృహములనుండి, గోడౌనులనుండి లేక హార్బిల్లు, మరియు/లేక గూడ్సురవాణా చేయువారి జ్యాపార స్థలమునుండిహార్బిల్లుమరియు లేక గూడ్సు వరులు చెరిగాని, ఆయా సిటీబుక్కింగు ఆఫీసులవద్ద బుక్కు చేసి, ఆయా రైల్వే స్టేషనులకు రవాణాకై చేరవేయుట

టెండరు ఫారములు యితరులకు కూర్చరాదు పదరు ఫారముల పెట్టు 1 టికి తు 10-ల వ తరువ వల్లించి 12-11-1957 మధ్యాహ్నం 3 గంటల వరకు లేక ఆలోపుగా చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు డి కి ఈ రైల్వే, హార్బర్ హౌస్,మద్రాసు-3 వారి ఆఫీసు నుండి పొందవచ్చును తగినమొత్తము రుసుము జమకాలేదు.

ప్రతి టెండరు వెంట రు 1000 రొక్కం డిపాజిటుగా చెల్లించినవారికు జతపర్చు పరెసు పదరు డిపాజిటు మొత్తంను చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసుబారికాని లేక రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా యందుగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ మద్రాసు యొక్క యే బ్రాంచీలలోగాని రైల్వే పద్దు క్రింద జమకట్టి రశీదు పొందవచ్చును తగ్గ రైల్వే చీఫ్ క్యాషియరు టెండరు డిపాజిటును 20-11-57 తేదీన ముగి 3 గంటల వరకు అంగీకరించుచున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలో చెల్లించేట్లయితే, అట్టి పట్ట చెల్లించి కొంటి రశీదు రైల్వేచీఫ్ క్యాషియరు గారికి 20-11-57 తేదీన ముగి 3 గంటలోగా చేరేటట్లు పంపవలెను టెండరు ఫారములు ఆకర్షక ఫారములలో మేజారు యుపుపన్ను చెల్లించిన పరిశీలకు బాధలు చేయవలెను

టెండర్లు కవరుమీద "మద్రాసు సిటీ హార్బర్లోనందు ఆనిల్లరీ సర్వీసులు చేయుటకు టెండరు" అని బ్రాసి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, మద్రాసు వారికి 22-11-57 తేదీన మధ్యాహ్నం 3 పంటల వరకు సీలుచేసిన కవర్లలో బాధలు చేయవలెను పైవేళ మించిన తరువాతగాని, అసంపూర్తి వివరములతోగాని, బాధలైన టెండర్లు, రైల్వే వారు నిర్వయించిన ఫారములో పంపబడియేయు, డిపాజిటు రశీదు, రాబడి పన్ను చెల్లించిన పరిశీలకు జతపర్చ కట్టియా టెండర్లు నిరాకరింపబడును

పరుసుల రోడ్డు రవాణా కార్యక్రమములో వ్యయముగా అనుభవం గడించిన దొడల అది అదన యోగ్యతగా భావింపబడును

అవసరమైతేజరు, దక్షిణ రైల్వే మద్రాసువారు కంట్రాక్టరును ఎన్నుకొనెదరు. కారి తీర్మానము ఆధారు ఏకారణము తెలుపకే యే టెండరును గాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారమును జనరల్ మేనేజరు అట్టిపెట్టుకొనియున్నారు.

టెండరు ఫారములు పంపువప్పుడు సర్వీసుల తీరు వివరములు,పనిచేయుటలోగల బాధారణ నియమ నిబంధనలు పంపు చేయబడును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, మద్రాసు.

28—10—57

అణ్వస్త్రాల నిషేధం

రెడ్‌క్రాస్ సమావేశం అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 29 ఇక్కడుందు అణ్వస్త్రాల వాడకాన్ని నిషేధించాలని, అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌కు సంబంధించిన మానవీయ ధర్మశాస్త్ర పరిశీలక సంఘం సమావేశంలో పోలియట్ యూనియన్, చైనా, పోలెండ్, బెల్జియం, రుమేనియా, యుగోస్లావియా, జెకోస్లావేకియా దేశాల ప్రతినిధులు కోరారు యుద్ధసమయాల్లో, ప్రజారక్షణకు అనువైన మరొకయిదా నిబంధనలను చర్చించే నిమిత్తం, యీ సంఘం యిదాకే ఉదయం సమావేశమైంది

ఇక్కడి చైనా రాయబారి శ్రీ పాన్-జా-లీ, తమదేశంతరఫున మాట్లాడుతూ, ఒకవేళ పోరాటం అంటూ సంభవిస్తే, మానవజాతి యావత్తూ పర్వనాశమైపోకుండా; తరతరాల శిల్పం చెరవకుకుగాను, అణ్వస్త్రాలాంటి మారణాయుధాలను నిషేధిస్తూ స్పష్టంగా ఒక నిబంధనను చేర్చాలని తెలియజేశారు. ఈ మానవకు అనుగుణంగా నిబంధనలు మరుపాయిదాను సవరించి, నిస్పృహతం చేయాలన్నారు. ఈ సంఘం యిక్కడ ఆవిధంగా నిర్ణయిస్తే అణ్వస్త్ర పరీక్షలు, ప్రయోగాల నిషేధానికి దోహదంకలుగుతుందనిగూడా శ్రీ తెలిపారు

రెడ్‌క్రాస్ అంతర్జాతీయసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ యాఫ్ సీయాబెట్ చర్చను ప్రారంభిస్తూ, యుద్ధాలాంటి చర్యలకు అణుశక్తి వాడకాన్ని నిషేధిస్తే తప్ప మరొక దృష్టిభావన కలిపేందుకు వీలుగా, జూ అంశాన్ని సమితి పదిలపరచ మంచిదని పోలెండ్ ప్రతినిధి శ్రీ యుగ్. కే యూరబోకా చెప్పారు

దక్షిణ కొరియా ప్రతినిధి శ్రీ కె జాయిపరు శ్రీ పాన్-జా-లీకు ప్రసంగిస్తూ, యీ పరామర్శ కేవలం అణ్వస్త్ర నిషేధంలాంటి అంశాలకు పరిమితం చేయబడులు, మానవ హృదయం మనస్సు, బుద్ధిని గూర్చి చర్చ జరపాలన్నారు

అణ్వస్త్ర నిషేధం, విజాతాన్వేషణ మొత్త అంశమని, రెడ్‌క్రాస్ సంస్థ వివిధ దేశాలమధ్య అభిప్రాయ భేదాలను కలిగిస్తే, దానివల్ల ప్రతిబంధక పెర్పడుతుందని అమెరికా ప్రతినిధి వాదించారు

ఈ సమస్యపై, బహుళ్యత సమితి ఒక నిర్ణయానికి వచ్చేవరకు, యీ నిబంధన పరిశీలనను వాయిదా వేయాలని బ్రిటిష్ ప్రతినిధి కోరారు.

ఇరాన్ వైద్య, పాంథిక సంఘం పాధారణ సంఘాలు గూడా యిందులో పమావేశమై ఆయా సంఘాలు పమర్పించిన వివిధ నివేదికలను, ఆమోదించటం, అధ్యక్షుడు, యితర కార్యవర్గ సభ్యులను ఎన్నిక తదితర కార్యక్రమాలను కొనసాగించాయి

ఇతర దేశాలకు భారత ఉదాహరణ

భారతప్రతినిధి మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే పనోయారక్రమం శీఘ్రంగా విపరీతమవుతూ భారత ప్రభుత్వం తన సైన్యాలకు కల్పించిందనీ, అలాంటి పనులు లేని దేశాలు యీ మార్గాన్ని అనుసరించాలని సూచించారు.

ఈ అంశంపై ఒక తీర్మానము తీసుకోవలసి వస్తే, కొనుంటుందని చాలామంది ప్రతినిధులు సూచించారు.

ఉభయ చైనాల వివాదం

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సమావేశం మళ్ళీ యుద్ధాలకు అరంధమైనప్పుడు ఉభయ చైనాల వివాదం తిరిగి తలెత్తింది.

ఈ సమావేశాలకు ఫారోమోజా ప్రతినిధులను పంపాలని చైనా సంఘాల అధ్యక్షుడు శ్రీ ఫ్రాంక్ యాన్ పాన్సెట్ పంపిన ఆహ్వానం ప్రకటనను; అమెరికా ప్రోత్సాహంతో యిది జరిగిందనే చెప్తూ, యీ పద్ధతిని ఖండించాలనుకు, చైనా ప్రతినిధివర్గ నాయకులు శ్రీమతి లీచెమువారి పిన్న బహుతీర్మానాన్ని తేచ్చారు జాంగ్ కైషెక్ మంత్రివారి తరపున యీ సమావేశాలకు హాజరుకావడం పొరపాటు అవుతుందని పేర్కొన్నారు

ఈ తీర్మానానికి మద్దతు నిస్తే, కొనుంటుందని చాలామంది ప్రతినిధులు సూచించారు.

కాశ్మీర్ చర్చలో బ్రిటన్

ఆస్ట్రేలియా ప్రతినిధుల ప్రసంగాలు

అమర్యాదగా ఉన్నాయని మీనన్ ప్రకటన

న్యూయార్కు, అక్టోబరు 29 నేడు భద్రతామండలిలో కాశ్మీర్ చర్చ ముగిసిన అనంతరం, శ్రీ కృష్ణమేనన్, మాట్లాడుతూ, తాను, వివిధదేశాల ప్రభ్యులుచేసిన మానవలను తమప్రభుత్వం పరిశీలిస్తుందని, ఈచర్చలో బ్రిటిష్ ప్రతినిధి, ఆస్ట్రేలియా ప్రతినిధి భారతదేశాన్ని నిందపరుస్తూ మాట్లాడిన మాటలకు, వచ్చే సమావేశంలో తాను ప్రత్యుత్తరం ఇవ్వవలసి వున్నదనీ, అన్నారు

పాకిస్థాన్ ప్రతినిధి, తాను గూడా తరువాత మాట్లాడుతూ సమస్యాన్ని చర్చలో పాల్గొన్న, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, ఫిలిప్పైనులు, ఫ్రాన్సు, ప్రతినిధులు ఢాకా గ్రామాంతర్భాగాన్ని బలపరిచారు స్వీడన్ ప్రతినిధి ఒక్కరు మాత్రం, పూర్తిగా బలపరచలేదు అందరికీ ఇష్టమైతే,అది తమకూ ఇష్టమే నన్నారు కాని ఇందులో కీలకంగా ప్రధానంగా న్యాయ విషయమేమ అంశాలను మొదు తేల్చవలసి వున్నదనీ తమ ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని, అందువల్ల, ఈ న్యాయ శాస్త్ర విషయాలను అంతర్జాతీయ న్యాయస్థానంలో తేల్చడం మంచిదనీ అన్నారు న్యాయస్థానం అభిప్రాయాన్ని పలహారాన్ని స్వీకరించదమన్నవని సూచించారు యీ మధ్యాన్ని తమ ప్రతినిధి పరిశీలిస్తారని తెలియజేశారు

తర్వాత అధ్యక్షుడు శ్రీ జారిస్బిరో సమావేశాన్ని వాయిదా వేశారు ఈసారి సమావేశం ఇరాన్ ప్రతినిధి అధ్యక్షుతను జరుగుతుంది పోయవారత వాదు జరగవచ్చు సమకంటున్నారు ఈలోపల వివిధ ప్రతినిధులు మంతనాలు సాగించి, ఇంకొకతీర్మానాన్ని తయారు చేస్తారు.

ఆస్ట్రేలియా ప్రతినిధి ప్రసంగం

చర్చలోమొదట ఆస్ట్రేలియా ప్రతినిధి డా॥ డోబ్బు వారర్ మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యా పరిష్కారం కోసం పనిచేసినవారికి మెచ్చుకొని బ్రిటిష్ ప్రతినిధి ప్రసంగంలో కొన్ని వాక్యాలకు ఆమోదపూర్వక హృదయాన్ని తెలిపారు ఈ సమస్య చరిత్రను, న్యాయ సూత్రాలను ప్రస్తావించలేదనీ, అందుచేతనే, భద్రతామండలి ఆ విషయాలను పట్టించుకోక, కశ్మీరును ఎట్లా తగిందడం సాధ్యమో ఆలోచించి, వ్యవహరించిందని చెప్పారు "అందుచేతనే భద్రతామండలి, భారతదేశంలో కాశ్మీరు చేరడమైనాని విలీనపరుచుకుంటే పూనుకోలేదు భారతప్రతినిధి, తమ ఫిర్యాదును భద్రతామండలి ఖాతరు చెయ్యలేదనీ, అట్లా చెయ్యడానికి తగిన సంతర్జాత చానికోలేదన్నట్లు వ్యవహరించిందనీ అన్నారు మండలి ఆ విషయాన్ని అసలు ఎత్తుకోనేలేదు. దానిమీద ఏ నిర్ణయమూ చెయ్యలేదు అట్లా చేయడంవల్ల లాభం జరుగుతుందని మేము అనుకోలేదుకోలేదు. గనుక ఏమీ చెయ్యలేదు" అన్నారు

జనవాక్యం అంగీకరించిందే

కాశ్మీర్ లో జనవాక్యం జరగాలనే తీరాలన్నీ అందరూ అమోదించారనీ ఈ విషయంలో వచ్చిన చిక్కు ఏమీ లేదని న్యూజీలాండ్ ప్రతినిధి డా॥ ఎమిలియోస్ న్యూజీలాండ్ పోస్టుకి అంటే అన్నారు కాలం గడిచినంతో మాత్రంచేత ఆ అంశం పనికి రాకుండా పోతుందనవరాదనీ అన్నారు డా॥ న్యూజీలాండ్ ఇలా అన్నారు "మనం 'జనవాక్యం' జరిగేట్లు చూడాలి అట్లా చేయలేకపోతే అందులో తన పాధాన్యతలను తిరిస్కరిస్తున్నదికే అర్థం"

పాకిస్థాన్ దురాక్రమణ జరిపిందా?

కొరకు ప్రతినిధి జాదానికి సమాధానమిస్తూ, డా॥ న్యూజీలాండ్ ఈలా అన్నారు భారతదేశానికి జాదాన్ని నిందపలిందే; కాని, జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో జనవాక్యాన్ని ఆపడానికి మాత్రమే; తగినంత బలం, ఇందులో పున్నట్లు కన్పించదు 1948 జనవరి 1 వ తారీఖు, ఈ వ్యవహారాలన్నీ సమితి ముందుకు తెచ్చినప్పుడు, పాకిస్థాన్ దురాక్రమణ వ్యవహారం తీర్మానాదు చేయవలసి భారతదేశం అంటున్నది అయితే ఈ వ్యవహారాన్ని ఈ సంఘం ఎప్పుడో తేల్చివేసింది 1948 ఆగస్టు 18 1949 జనవరి 5, తీర్మానాలను భారతదేశం ఆమోదించింది అంటే, ఈ సమస్యను ఇక పాకిస్థాన్ ద్వారా తేల్చుకోవాలి అనుకోవడం చివట్లు లేదింది. భారతదేశం జూటి వి అమా

జాయకపడు శ్రీ మెల్బోర్నార్ మాట్లాడుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని, శ్రీ నెహ్రూలు, మళ్ళీ ఉత్తేజకరంగా ప్రసంగించిన రెండుగంటల్లోనే, పాకిస్థాన్ ప్రతినిధి, రెడ్‌క్రాస్ సంస్థ ప్రముఖ సేవకుని పట్ల నిందాగర్భితంగా మాట్లాడటం విచారకరమన్నారు.

ఇంకలో పశ్చాధ్యక్షులు శ్రీమతి అన్నుల్ కార్ కల్పించుకొని స్థాయి సంఘంచేసిన పని పదుదేశ్యంతో నే జరిగినట్లు తాను చెప్పగలనీ, యీ సమావేశం నిష్పాక్షికంతో అరంభమై అనేవిధంగా ముగియాలని కోరుకున్నానని తెలియజేశారు.

దింపి పదుపల్ల నే, ఈ సుందరి భారతదేశపు శ్రీ లక్ష్మి పై తన భావాన్ని వ్యక్తం చెయ్యకుండా కోయింది అందువల్ల, ఆశ్చర్యాలకు కొలదోమ క్రియా దోమమ గూడా పట్టాయి"

సమితి సైన్యం

"పాకిస్థాన్ సైన్యాలకు ఉపయోగ సమితి సైన్యాలను వినియోగించాలన్న మూడవ భాగాన్నది అప్పుడు భారత సైన్యాలనూ ఉపసంహరించిన పద్దు జనవాక్యం జరగడానికి వీలుకలుగుతుంది పాకిస్థాన్, బ్రాగాన్ మాటమేరే చేరడానికి, కాశ్మీర్ పమస్య ఏమీ సంబంధం లేదు. ఈ దురాక్రమణ, బ్రాగాను మాటం చేరుతో జరుగుతున్న దనడానికి ఎక్కడా సాక్ష్యం లేదు అసలు బ్రాగాన్ మాటంవంటి కీలక సంధులతో, గురాక్రమణకు పరిగణమేక్షం జరగేటి అందులో పీ ఒక్క పక్షమైనా దురాక్రమణకు దిగితే, తక్షణం జాతి అందులో చేరకు జనవాక్యం వల్ల కాశ్మీర్ సమస్య తేలాలి" అని శ్రీ న్యూజీలాండ్ అన్నారు.

బాగుపడ్డే సంతోషమే

ఫిలిప్పైనుల ప్రతినిధి, శ్రీ కొర్నాస్కీ రోమ్ములో మాట్లాడుతూ, శ్రీ జారింగ్ నివేదికవల్ల తమ ప్రతినిధి పర్యాటకి సంతోషం కలగడం లేదనీ, భారత, పాకిస్థాన్ ప్రతినిధుల ప్రసంగాలు విన్నతర్వాత, ఆందోళన మరీ ఎక్కువైందనీ, అయితే, డా॥ గ్రాహంను పంపించడంవల్ల, ఈ పరిస్థితి సమసిపోవడానికి, అయితే, ఆయన గ్రామాలు పంపిన పదుప

లంక భూములకు టెండర్ల పద్ధతి

ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, అక్టోబరు 29 లంక భూములకు "ఓపెన్ టెండర్ల" పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రెవిన్యూమంత్రి శ్రీ కళాలాంకట రావు ఇవాళ శాసనసభలో శ్రీ పి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

లంకభూములలో ఇప్పుడు మూడింట రెండువంతులు కౌలుకిచ్చి ఒకవంతు వేలం చేస్తున్నారు. ఇలా మూడోవంతు వేలం చేయడం ప్రభుత్వం మానదని, పశువుల మేతకోసమని ఇలా చేయక తప్పదని రెవిన్యూ మంత్రి చెప్పారు.

100 ఎకరాల విస్తీర్ణానికి తక్కువగా ఉన్న లంకలను వేలం చేయరని, అధికారులను సహకారసంఘాలకు కౌలుకిస్తారని హామీ ఇచ్చారు

గంజి నాగేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ, 56-57 లో లంకభూములను మూడేళ్ళపాటు కౌలుపై, కౌలుకు తీసుకొనడానికి ముందుకువచ్చిన వ్యవసాయకూలీ సంఘాలు రెండేనని చెప్పారు

56-57 లో కౌలుతగ్గింపుకు (రెమిషన్) 41 సంఘాలు దరఖాస్తు పెట్టుకొన్నాయని, తూ దరఖాస్తులలో తగ్గింపలనేవి కోరిన మొత్తము 55908-8-8 అని, ప్రభుత్వం మంజూరుచేసిన తగ్గింపు 7151-8 6 మిగతా దరఖాస్తుల విషయంలో తగ్గింపు మంజూరుచేసే విషయం ఆయా కలెక్టర్ల పరిశీలనలో ఉందని చెప్పారు

కట్టుపైనా తెలియకుండా ఎక్కువ కాలము వేలం పాడినవారి విషయంలో ప్రభుత్వం పొరపాటు మాన్పేదిలేదని ఖచ్చితంగా చెప్పారు.

లంక భూములమీద ప్రభుత్వానికి ఎకరానికి రూ 86 లు వస్తున్నదన్నారు

శ్రీ గంజి నాగేశ్వరావుఅడిగిన మరో ప్రశ్నకు జవాబుచెబుతూ, 1864-66 ఫసలీలకు రామరాజులంక గ్రామంలో హరిజన వ్యవసాయకూలీ సహకార సంఘం లంకల కౌలుకు దరఖాస్తు పెట్టుకొందని, తూ లంకలో అన్నికులాల వ్యవసాయకూలీ సహకార సంఘాలకు యిదివరకే ఇవ్వడమైందిగాబట్టి, తూ దరఖాస్తును అంగీకరించడానికి వీలుకాకపోయిందని, 1864 66 ఫసలీలలో అన్నారామునిలంక హరిజనవ్యవసాయకూలీ సహకార సంఘం కౌలుకు దరఖాస్తు పెట్టుకోలేదని తెలియజేశారు

ప్రభుత్వ విధానం

వ్యవసాయం చేయడానికి తగినంత పెట్టుబడి ఉన్న, అన్నికులాల వ్యవసాయకూలీ సహకార సంఘాలకు లంక భూములను కౌలుకివ్వాలనేది మామూలుగా ప్రభుత్వవిధానం విశాల దృక్పథం ఉన్న ఒకపార్టీ, కేవలం హరిజన వ్యవసాయకూలీ సహకార సంఘాలకే అప్పగించాలన్నది కాదు పద్దతు అని రెవిన్యూమంత్రి వివరించారు. శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఇలా చెప్పారు. "1956 ఫసలీలో వేలం చేసిన లంకభూములు 15029 ఎకరాలు, తూ వేలంద్వారా ఈ 516 వేలు ప్రభుత్వానికి వచ్చింది వేలం పద్ధతి పద్దు అని కొందరు ప్రభుత్వానికి విన్నవించారు. ఒక గ్రామంలో ఉన్న లంకభూములో మూడోవంతు వేలం చేసి మిగతా రెండువంతులు కూడాలుగా అనులులోఉన్న ఉత్తర్వు ప్రకారం (కౌలుకు) ఇచ్చివేయాలని 1955 సెప్టెంబరులో ప్రభుత్వం ఆదేశించింది అతరువాత తూ విషయాన్ని మళ్ళీ ప్రభుత్వం పరిశీలించింది ఏ గ్రామంలో పైనా లంకభూములు విస్తీర్ణం నూరు ఎకరాలకు తక్కువయితే ఆ భూములను వేలం చేయవలసరవలేదని ఆ భూములను వ్యవసాయకూలీ సహకార సంఘాలకు కౌలుకివ్వాలని ప్రభుత్వం ఒకమార్పు చేసింది, ఇంతకుముందే 1955 సెప్టెంబరులో నిర్ణయించిన లంకభూముల విధానాన్నే అనుసరించాలని ప్రభుత్వం నిశ్చయించుకొన్నది 100 ఎకరాలలోపు లంకభూములున్న గ్రామాలలో ఆ లంకలను కౌలుకిచ్చేటప్పుడు, వేలంలేకుండా కౌలుకు తీసుకోగల అర్హతఉన్న కులాలకుమాత్రమే ఇస్తారు తూ ఉత్తర్వు 1367 ఫసలీనుంచీ అనులులోకి వస్తుంది

ఇంకా కొన్నిప్రశ్నలకు జవాబిస్తూ పశువుల మేతకు కావాలి గాబట్టి లంకభూములలో మూడోవంతు వేలంచేయకుండా ఆపడం సాధ్యంకాదనీ, ఉత్పత్తి ఎక్కువ కావాలన్నప్పుడు పశువులకు పచ్చిక బీళ్లుండడం అవసరమని అన్నారు

ఆత్మారాముడు

శ్రీ నాగిరెడ్డి: లంకభూములను పశువులమేతకోసమే ఉపయోగిస్తున్నారని మంత్రిగారి "ఆత్మారాముడు" సమ్మతిస్తున్నారా, ఆ భూములలో వాణిజ్య పంటలు వేయడంలేదా? మరి అయితే మంత్రి ఏం చేయదలచారు.

సభాపతి ముందు "ఆత్మారాముడు" అనే ఆ మాటనుఉపసంహరించుకోండి, మంత్రిని అగౌరవ పరచేట్లుగా ప్రయోగించినట్లున్నది మంత్రిగాని, సభ్యులుగాని ఇలా వ్యంగ్యంగా మాట్లాడటం మంచిదికాదని నా సలహా.

రెవిన్యూమంత్రి గౌరవసభ్యుడు ఏదేదో విసిరారు వన్ను సమాధానం చెప్పనివ్వండి భగవంతుడిలో మమ్మకం కలిగి నా 'భగవంతుడు ఆత్మారాముడే' నన్ను హిందువుల మనస్తత్వాన్ని ఒప్పుకొన్నందుకు సంతోషం

గోదావరిలోని 85 వేల ఎకరాల లంకభూముల విషయంలో ఇబ్బందేమీ లేదు కృష్ణా గుంటూర్లలో లంకభూములు 6 లేక 7 వేలే ఉన్నా, ఉన్న ఇబ్బందిఅంతా అక్కడే లంకభూములలో వాణిజ్య పంటలు వేసినట్లు మా దృష్టికి వెళ్తే తగ్గ తీసుకొంటాము."

పోలీసు ఉద్యోగి ప్రవర్తన

హక్కుల ప్రతిపాదనకు సభాపతి నిరాకరణ

హైదరాబాదు, అక్టోబరు 28 సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇవ్వాళ శాసనసభలో శ్రీయం నాగిరెడ్డి ప్రతిపాదించిన హక్కుల ప్రతిపాదనను తగిన ఆధారం లేదనిచెప్పి నిరాకరించారు ఆగస్టు 9 తేదీన నడిపూడి స్టేషన్‌వద్ద ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ప్రవర్తనకు సంబంధించి ఈ ప్రతిపాదన వచ్చింది

తనవిషయంగూర్చి దర్యాప్తుచేయించి ఇకముందు ఇల్లాంటివి జరగకుండా పోలీసు ఉద్యోగిని హెచ్చరించాలని కూడా సభాపతి ముఖ్యమంత్రికి సలహా ఇచ్చారు.

ప్రశ్నోత్తరాలు అవగానే సభాపతి సభ్యునియొక్క ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్రమంగా వ్యవహరించాడని చెప్పి హక్కులప్రతిపాదన తీసుకు అందించినీ అది నిజమే అయితే అది తప్పు పని అయినందున ఆ ప్రతిపాదన పక్షాన సభాధ్యక్షునికీ, ప్రతిపక్షం నాయకునికీ సంపానుని తెలియజేశారు

సభాపతి అనుజ్ఞపొంది మాట్లాడుతూ ఆగస్టు 9 వ తేదీన తాను కాన్పిరెన్సుకు కలుసుకొనటానికివెడుతుండగా నడిపూడి స్టేషన్‌వద్ద సబ్ ఇన్‌స్పెక్టరు లేనిన్వ లేదని శ్రీ యం నాగిరెడ్డి చెప్పారు ఆ ఉద్యోగి కాపవసభ పచివాలయం లేఖనుకూడా లెఖపెట్టకుండా "తుంగలో త్రొక్కుదానిని" అని తూలనాడించివేశాడని చెప్పారు పై అధికారితో మాట్లాడకుండాచేసి వేలమంది జనంముందు నన్నుపాట పర్చాడనికూడా నాగిరెడ్డి ఆరోపించారు "ఇది సభాపతిని, అవమానపర్చటం, సభ్యుల హక్కుల భంగం క్రిందకు వస్తుంది కనుక ప్రతిపాదనను హక్కుల పరిశీలన సంఘానికి నివేదించాలని కోరుతున్నాను" అని శ్రీ నాగిరెడ్డి అన్నారు

సభాధ్యక్షుడు "పెద్దవారు వచ్చినప్పుడు ఒక కార్యక్రమం దాని ప్రకారం వారికి స్వాగతం ఇవ్వటం అంటూ వుంటాయి. మా చెర్లలో కొంతమందిని లాంఛనం ప్రకారం కొంత మందిని రాష్ట్రపతికి ఎదుటపర్చాం పెద్దవారు కారులోగాని, రైల్లోగాని దిగుతూ వుంటే నొక్కుగుంజ మర్యాదపెట లేదు. వారికి రక్షణఇవ్వవలసినబాధ్యత పోలీసుఅధికారులపైన వుంది. సభ్యులు విద్యుత్కుధళాన్ని నెరవేర్చుకుంటూ పోలీసులను ఆపలేరు. ఎవరినైనా నడిపి వుంటే ఆ ఉద్యోగిని తీవ్రతరమైన చేసి వుంటేవారం విద్యుత్కుధళాన్ని నెరవేర్చినందుకు వంటనే మీరు ఆ ఉద్యోగిని అభినందించవలసి వుంది సభ్యుల హక్కులను గమనించవలసిందే కాని మనంకూడా మనబాధ్యతలను గుర్తుపెట్టుకోవాలి ఎప్పుడుపడితే అప్పుడు పెద్దవారిని కలతిపెట్టకూడదు. సభ్యుడు తన విషయాన్ని పస్తావించవలసి వచ్చినందుకు చింతిస్తున్నాను"

శ్రీ నాగిరెడ్డి "నడిపూడి విషయం ఇంజనులు నీళ్ళు తీసుకోవటానికి ప్రధానమంత్రి నాగార్జున సాగర్ వెళ్లేటప్పుడు జవాన్ని నడిపి మూడ నిచ్చారు మేము జవాన్ని అడుగుతో వుంటాం చివరికి 9 తేదీనకూడా అంతే జరిగిందనుకోండి పైపెచ్చు ప్రభుత్వంపార్లమెంటు సభ్యులను, శాసనసభా సభ్యులను మర్యాదగా చూడాలని ఉద్యోగులకు శాఖాధిపతులు పంపుతూవుంటుంది. సకాలంలో తగు చర్యలు తీసుకోకపోతే విషమ పరిస్థితులకు దారితీయవచ్చును.

సభాపతి "రాష్ట్రపతికి నిర్దిష్ట కార్యక్రమం వుంటుంది. నడిపుడివద్ద రైలు ఆగకపోతుందా? ఆరోజున ఉద్యోగి ఎల్లా ప్రవర్తించాడో ముఖ్యమంత్రి తెలుసుకుంటారా?

శ్రీ సుందరయ్య ఈ సంఘటనలో ప్రతిపక్షం సభ్యుడు ఇరుక్కున్నంతసూత్రాన.

సభాధ్యక్షుడు కాంగ్రెసు సభ్యుడైనా పరిస్థితి ఏమీ మారదు ప్రతిపక్షం నాయకుడు ఆ మాటను ఉపసంహరించుకోవాలి

ప్రతిపక్షం నాయకుడు: రాష్ట్రపతికి స్వాగతం చెప్పటానికి వెళ్లి సభ్యుని ఎడల పోలీసు ఉద్యోగి ఎల్లా ప్రవర్తించాడనేది ప్రస్తుత విషయం ఉద్యోగి చర్యను ముఖ్యమంత్రి సమర్థించినందుకు విచారంగానూ, ఆశ్చర్యంగానూ వుంది నడిపుడి నీళ్ళకోసం రైలు ఆగే టైమునకాబట్టి సభ్యుడు, ఆ సేమనుండి జవం రాష్ట్రపతినిచూచి తమ గౌరవం చెలడించాలనుకున్నారు రైలును ఆపటానికి ఎవ్వరూ ప్రయత్నించలేదు రాష్ట్రపతి వెళ్లేముందు బయటకు వచ్చారు పూలమాలలు అందుకున్నారు ఉద్యోగి సభాపతి పరిస్థితాన్ని గౌరవించి మర్యాదగా ప్రవర్తించి వుండవలసింది"

సభాపతి "ఆవేశకావేశాలను ప్రదర్శించ వద్దనరాదేదని నా కోరికతో సభ్యుని ప్రతిపక్షనాయకుని కోరుతున్నాను ఉద్యోగి ఆ మర్యాదగా వ్యవహరించాడా అన్నది ప్రస్తుత సమస్య ఉద్యోగి చర్యను సమర్థించనివనపరమూ లేదు తప్పుపట్టవలసిన అవసరమూ లేదు. ఆ ఉద్యోగి ఆ మాటలను వాడాడా లేదా అని విచారించాలి

సభాధ్యక్షుడు "నేను రాష్ట్రపతి వెంటనే వున్నాను నివేదిక తెప్పించవలసిన అవసరంలేదు ఉద్యోగి సభ్యునితో ఏమిఅన్నాడో తెలియదు సభ్యుడే "తుంగలో త్రొక్కు" అనే మాటలను చేర్చివుండవచ్చును

ప్రతిపక్షనాయకుడు: సభాధ్యక్షుడు "కల్పించి"అని వాడవచ్చునా?

సభాపతి ఉద్రేకం వచ్చినప్పుడు ఏదైనా అనవస్తుంది ఏమిజరిగింది విచారించాలి

సభాధ్యక్షుడు: ఎక్కువ కాకపోయినా కనీసం ప్రతిపక్షానికివున్న హక్కులు మామూలువున్నాయి రాష్ట్రపతిని గౌరవించటానికి అదివరకో ఉద్యోగి తనవిధిని నిర్వహించకపోతే సభ్యుడు అన్నట్లు విషమపరిస్థితి ఏర్పడవచ్చును కొన్నినియమాలు నిబంధనలు వున్నాయి పెద్దవారితో వ్యవహరించేటప్పుడు సభ్యులు వారిని పాటించటం అవసరం. ఆహ్వానించినప్పుడు వస్తే సరిగా మర్యాదజరుగుతుంది

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి: పెద్దవాళ్ళు వచ్చినప్పుడు సభ్యులు వారిని కలుసుకోవచ్చునా? లేదా?

సభాపతి హక్కుఅనేది వుంటేనే హక్కులభంగం అంటూ వుంటుంది. ఆసేమనులో రైలుఆగే కార్యక్రమం లేదు అందువలన హక్కు అంటూ ఏర్పడలేదు కనుక ప్రతిపాదనకు తగిన ఆధారంలేదు నేను దానిని త్రోసి పుచ్చుతున్నాను.

అయితే అసలు ఏమిజరిగిందో విచారించి అనుమర్యాదగా ప్రవర్తించివుంటే ఇకముందు ఇల్లాంటిది జరగకుండా ఉద్యోగికి సలహాఇవ్వాలని సభాధ్యక్షుని కోరుతున్నాను

సభాధ్యక్షుడు "విచారించి అనుమర్యాదగా ప్రవర్తించివుంటే అది తప్పుఅని చెప్తాం"

రాజ్యాంగంలో గోవా పేరు ఉదహరించాలి

జనసంఘ నాయకుని సూచన:

రాజమండ్రి, అక్టోబరు 24 జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావ్ జోషీ నిన్న వచ్చారు. స్టేషన్ వద్ద శ్రీయుతులు వేలూరి లక్ష్మీనరసింహం వెంకట్రామయ్య, సంపత్కుమారభంగ్ స్వాగతమిచ్చారు.

విక్రమ మందిరంలో శ్రీ వెంకట్రామయ్య పత్కారం చేశారు శ్రీ జోషీ మాట్లాడుతూ అధికారంలో వున్నవారు ప్రతిఎన్నికలకు కులతత్వవాదం, కమ్యూనిజం, ఏదో ఒకటి అంటగట్టడం అలవాటయిందన్నారు కాశ్మీరు భారతి అంతర్భాగమంటూ ప్రత్యేక హోదా, అధికారాలు, ఇవ్వడంపట్ల, ఆశ్చర్యం వెల్లడించారు గోవానుకూడా భారతి అంతర్భాగంగా గుర్తిస్తూ రాజ్యాంగం పవరించాలని సూచించారు. ప్రణాళికల ప్రయోజనాలను ప్రజలు ఎంతవరకు పొందగలుగుతున్నదీ పాలకవర్గం గమనించడం లేదన్నారు జనసంఘంలో అందరూ చేరవచ్చన్నారు

శ్రద్ధానందఘాట్‌లో శ్రీ ఘంటా బాపయ్యచౌదరి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

శ్రీమతి కౌముదీ అమ్మాళ్ ఆజాద్ బాలికోత్సవం (మద్రాసు) బాలికోత్సవం ఇటీవల గవర్నరు శ్రీ పి రాజమన్నారు అధ్యక్షతన జరిగింది ఆశ్రమంలోని ఒక బాలిక స్వాగతం చెప్తున్నది

నీలంద్రాబాదు పబ్లిక్ ఉన్నత పాఠశాలలో పిల్లలరాజ్య పమితి దినోత్సవ సందర్భోచిత ప్రదర్శనచేసిన బాలబాలికలు.

గుంటూరుజిల్లా చినకాకాని పంచాయితీ గ్రంథాలయభవన ప్రవేశోత్సవం మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇటీవల జరిపారు. ప్రక్కన పంచాయితీ అధ్యక్షుడు శ్రీ సుద్రం వెంకటేశ్వరావు, శ్రీ రామమూర్తి, శ్రీ లింగిశెట్టి జగన్నాథం.

రష్యాలో సూర్యమండల పరిశోధశాలయం: విశ్వకిరణాల చలనాన్ని చూపే, యంత్రభాగం చలనాలు విద్యుత్ కాంతి కణాలుగా ఇందులో పరిణామం చెందుతాయి

కొల్లేరు పథకానికి ప్రాముఖ్య మివ్వాలి

మంత్రికి విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 27: వరద నిరోధక పథకంగా కొల్లేరు వరద నిరోధక పథకానికి అధిక ప్రాముఖ్యం ఇచ్చి వెంటనే పని జరిపించవలసినదిగా నందిమాగులో నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె వి. పరమేశ్వరరావుకు ఇటీవల పలువురు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు వరద నిరోధక పథకాన్ని అమలు జరిపితే వేలాది ఎకరాలకు ముంపు ప్రమాదం తప్పిపోతుంది. అదనంగా చాలా భూమిలో వ్యవసాయం జరుగుతుంది ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని మంత్రి శ్రీ కె వి పరమేశ్వరరావుకు శ్రీయుతులు చింతల పాటి వరప్రసాదమూర్తిరాజా, మల్లారెడ్డి శేషగిరిరావుగారలు వివరించారు

ప్రధాన ఇంజనీరు శ్రీ జి వి పరమేశ్వరరావు, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ చంద్రశేఖర్, కృష్ణా గోదావరిజిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లూ, శ్రీయుతులు ఎమ్ ఆర్ అప్పారావు, కె అప్పారావు, శ్రీరాల బలరామకృష్ణయ్యగారలు కూడా మంత్రి వెంట నందమూరుకు వచ్చారు

కొల్లేరు ప్రాంతంలో మంత్రి దాదాపు రాలుగు గంటలు వివరించారు ఉప్పుటేరును తవ్వగా, లోతుగా త్రవ్వించి, వెడల్పు ఎక్కువ చేయిస్తే కొల్లేరు వరదనీరు సముద్రంలోకిపోయే వీలుంటుంది కనుక వరద నిరోధక పథకం దీనిని అమలు జరిపించవలసినదిగా మంత్రికి శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు ప్రాంతానికి చెందిన 60 వేల రపు మైళ్ళల్లోని పొలాలకూ ముంపు ప్రమాదం రాకుండా తుటూగటు నిర్మించవలసిన అవసరాన్ని మంత్రికి శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజా వివరించారు.

తెనాలి కసాయి దుకాణదారుల నిరసన

తెనాలి, అక్టోబరు 22 కసాయి దుకాణాదారులు శ్రీ ఎస్ వరదాచారి అధ్యక్షతన సమావేశమై, పోలీసు అధికారులు తమ తూని రాళ్ళను, త్రాసులను తీసుకు వెళ్ళినందుకు నిరసనగా దుకాణాలను మూసివెయ్యాలని తీర్మానించారు (స్వ వి)

"భూషణ" హిందీ పరీక్షా ఫలితాలు

కర్నూలు, అక్టోబరు 29 హైదరాబాదు హిందీ ప్రచారసభ గతేడాలలో నిర్వహించిన "భూషణ" పరీక్షా ఫలితాలు దిగువ ప్రచురిస్తున్నాము

ఉత్తమంగా నెగ్గినవారు

శ్రీ యస్ యశ్వంతరావు-నిజామాబాదు-ప్రథమస్థానం

శ్రీ గోవిందలాల్ గిల్డా--గుల్బర్గా-ద్వితీయస్థానం

శ్రీ చంద్రకాంత తిక్కర్కర్-పూరంగాబాదు-తృతీయస్థానం

ముగ్గురూ ద్వితీయ శ్రేణిలో కె ఉత్తీర్ణులైనారు

ద్వితీయశ్రేణి 18 18 21 22 39 69 97 105 119 121 134 140 149 150 162 293 345 351 392 398 401 402 404 405 406 487 440 447 491 495 508 558 687 678 680 686

తృతీయశ్రేణి 8 4 6 10 11 12 14 80 81 88 84 85 45 47 48 68 65 70 72 75 76 78 79 81 85 86 87 89 91 101 102 106 107 108 109 110 120 122 126 128 129 181 148 144 158 154 156 161 165 166 168 169 170 171 178 176 179 194 197 199 200 201 210 218 216 217 235 246 247 248 251 252 258 255 259 265 262 272 278 275 టు 280 282 286 289 290 291 294 301 టు 304 306 307 312 టు 315 317 318 322 328 341 342 348 346 347 349 350 352 358 357 361 378 381 385 391 399 400 408 407 410 412 436 441 446 448 449 450 455 458 468 474 475 478 480 481 488 486 487 494 496 499 500 501 502 504 507 512 514 516 517 527 532 536 542 544 549 556 558 561 563 569 598 600 601 608 605 606 607 610 614 628 681 688 642 659 662 668 664 667 679 681 688 706

రంగంపేట, కంగాపతి, వేములవాడ, గోర్తి, యాదగిరి, చింద్రాల ఫలితాలు పరిశీలనలో వున్నాయి

తెలియని రాజీనామా

హైదరాబాదు, అక్టోబరు 29: శ్రీ పంబూరి శ్రీనివాసరావు (కాంగ్రెసు) శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు తనకేమీ తెలియదని, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ శాసనసభలో చెప్పారు.

శ్రీ కె లింగం (కాం) కొన్ని పత్రికలలో శ్రీ శ్రీనివాసరావు రాజీనామా ఇచ్చినట్లు వెలువడింది నిజమేనా అని అడగా, సభాపతి పైవిధంగా చెప్పారు.

గృహనిర్మాణ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 29 పట్టణాల్లోనూ, పల్లెలలోనూ గృహనిర్మాణం చురుకుగా సాగటానికి, ద్వితీయ ప్రణాళికలో పెట్టుకున్న గృహనిర్మాణ ప్రమాణాన్ని సాధించటానికి తీసుకోవలసిన చర్యలను గృహనిర్మాణ మంత్రులు మైసూరులో అక్టోబరు 31 నుండి సమావేశమై చర్చిస్తారు సమావేశానికి కేంద్ర నిర్మాణాలు,గృహవసతి మంత్రి శ్రీ కె వి రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ం నేటినుండి ం

విజయవాడ { శ్రీ లీలామహల్
మారుతి (ఒకవారం మాత్రం)

గుంటూరు శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

భారతదేశపు అంతర్జాతీయ తార నర్గిస్

సకల ప్రపంచానికీ ఆదర్శ మాతృమూర్తిగా యీ చిత్రంలో అపూర్వంగా నటించింది.

ప్రథమ పంచరంగుల చిత్రం 'ఆన్' నిర్మించిన మహబూబ్ సమర్పించు

** పంచరంగుల చిత్రం **

నర్గిస్ నటించిన

మదర్ ఇండియా

(హిందీ)

MOTHER INDIA

డైరెక్షన్ మహబూబ్. మ్యూజిక్: నౌషద్.

2 వ వారం మద్రాసు - మిడ్‌లాండ్ & అశోక్



తయారీదారులు. ది వెజిటబుల్ సోప్ వర్క్స్, కోజికోడ్.

ప్రోప్రయిటర్లు. సేట్ నాగజీ పురుషోత్తమ & కంపెనీ (ప్రయివేటు) లిమిటెడ్, కాజాకర్ 1, బొంబాయి-2

ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషనులో సభ్యులు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1 Editor S. Sambhu Prasad.